ప్రజాశక్తి

సోమవారం 5 డిసెంబర్ 2022 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ఒకరు వ్యాపారం కోసం.. మరొకరు సామగ్రి కోసం వెళ్లి..

- ఆగిఉన్న లారీని ఢీకొన్న కారు
- పల్నాడు జిల్లా రొంపిచర్ల వద్ద ఘటన
- మృత్యువాత పడిన స్నేహితులు
- కనిగిరిలో విషాదం

ప్రమాదానికి గురైన కారు

ప్రజాశక్తి-కనిగిరి

ఒకరు వ్యాపారం కోసం.. మరొకరు శుభకార్యం పనులకు వెళ్లి రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. కనిగిరికి చెందిన ఇద్దరు స్నేహితులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబాలు శోక సముద్రంలో మునిగిపోయాయి. బంధువలు కథన ప్రకారం... కనిగిరిలో టివిఎస్ షోరూం నిర్వహిస్తున్న చన్నా ప్రసాద్ ,చన్నా చెంగల్‌రావు ఈనెలలో జరగనున్న శుభ కార్యక్రమానికి అవసరమైన వస్తువులు కొనుగోలు చేసేందుకు శనివారం రాత్రి హైదరబాదు వెళ్లారు. కనిగిరికి చెందిన హోల్‌సేల్ వస్త్ర వ్యాపారి నార్లపాటి మల్లికార్జునరావు, కావలికి చెందిన హరి వస్త్రాల కొనుగోళ్ల నిమిత్తం కలకత్తాకు వెళ్లి వారు కూడా హైదరాబాదుకు చేరుకున్నారు. చెన్నా ప్రసాద్,నార్లపాటి మల్లికార్జునరావ స్నేహితులు కావటం హైదరాబాదులో కలిశారు. అనంతరం కారులో కనిగిరికి ప్రయాణమయ్యారు. ఆదివారం తెల్లవారు ▶ 2లో

జిల్లాలో చంద్రబాబు పర్యటన ఖరారు

- 9న బాపట్ల, 10న చీరాల

నియోజకవర్గాల్లో రోడ్‌షోలు

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు బాపట్ల జిల్లా పర్యటన ఖరారైంది. నవంబరు 19న నిర్వహించిన టిడిపి విస్తృత సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమానికి పార్టీ శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ఈ నెల 8న గుంటూరు జిల్లా పొన్నూరుకు చంద్రబాబు నాయుడు వస్తున్నారు. 9న బాపట్ల నియోజకవర్గం, 10న చీరాల నియోజక వర్గంలో చంద్రబాబు పర్యటించనున్నారు. రాష్టంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రజలు పడుతున్న ఇబ్బందులు, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు దేశం అధినేత క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టారు. గత ఎన్నికల్లో నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో అంతర్భాగంగా చేరిన అద్దంకి, పర్చూరు, చీరాల, రేపల్లె నియోజకవర్గాల్లో దేశం అభ్యర్థులు గెలుపొందారు. వీరిలో చీరాల నుంచి టిడిపి ఎమ్మెల్యేగా గెలుపొందిన కరణం బలరామకృష్ణమూర్తి స్థానిక రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వైసిపికి మద్దతు ప్రకటించారు. వైసిపి అధిష్టానం ఎన్ని విధాలుగా ఒత్తిడిలు తెచ్చినప్పటికీ అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ టిడిపినే అంటి పెట్టుకుని ఉన్నారు. అద్దంకి నుంచి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందిన గొట్టిపాటి అక్కడ బలమైన అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. పర్చూరు నుంచి రెండు సార్లు గెలిచిన ఏలూరి సాంబశివరావు నిత్యం అక్కడి ప్రజలకు అండగా ఉంటు బలమైన అభ్యర్థిగా ఉన్నారు.రేపల్లెలో కూడా అనగాని సత్యప్రసాద్ రెండు పర్యాయాలు వరుసగా విజయం సాధించి దేశం పార్టీకి బలమైన అభ్యర్థి ఉన్నారు. వేమూరు నియోజకవర్గంలో 2009, 2014 ఎన్నికల్లో దేశం తరఫున ఎమ్మెల్యేగా నిలచిన నక్కా ఆనందబాబు గత ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. బాపట్ల, చీరాల నియోజకవర్గాలలో గట్టి అభ్యర్థులను రంగంలో నిలిపితే రానున్న ఎన్నికల్లో విజయం తథ్యమనే భావనలో టిడిపి నాయకులు ఉన్నారు. బాపట్ల నుంచి వేగేశన నరేంద్ర వర్మను పార్టీ ఇన్‌ఛార్జీగా ప్రకటించారు.చీరాల నుంచి ఎంఎం. కొండయ్యను టిడిపి ఇన్‌ఛార్జిగా ప్రకటించారు. రానున్న ▶ 2లో

ఉద్యమ అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా ఎన్నుకోవాలి

పిడిఎఫ్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పి.బాబురెడ్డి

మాట్లాడుతున్న బాబు రెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఉద్యమ అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా ఎన్నుకోవాలని పిడిఎఫ్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పి.బాబురెడ్డి పేర్కొన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా సహాధ్యక్షురాలు జి. ఉమా మహేశ్వరి అధ్యక్షతన ఆఫీస్ బేరర్స్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తూర్పు రాయలసీమ పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పి. బాబురెడ్డి మాట్లాడుతూ నేటి ప్రభుత్వాల వైఖరి ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల వివక్షతో ఉందన్నారు. ఫ్రెండ్లీ ప్రభుత్వం అంటూనే మరోవైపు పెండింగ్ సమస్యలు గురించి ప్రశ్నిస్తే పోలీసులతో అరెస్టులు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన అంశాలు మెరుగైన పిఆర్‌సి, సిపిఎస్ రద్దు సకాలంలో డి.ఎలు, కాంట్రాక్టు ఉద్యోగులకు దశలవారి రెగ్యులరైజేషన్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రక్షణ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఉద్యోగులు తీరని కోర్కెలని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. విద్యా వ్యవస్థ రక్షణకోసం ఉపాధ్యాయుల, ఉద్యోగుల హక్కులు పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య హక్కులకోసం పిడిఎఫ్ అభ్యర్థులు పొక్కిరెడ్డి బాబురెడ్డి, గ్రాడ్యుయేట్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి ఎమ్మెల్సీలుగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎలాగైనా గెలవాలని బోగస్ ఓట్లు చేర్చుతున్నారని ఎన్నికల కమిషనర్, ఆయా జిల్లాల కలెక్టర్లు జోక్యం చేసుకొని తగిన విచారణ జరిపి అక్రమ ఓట్లు తొలగించాలని కోరారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. రవి, కోశాధికారి కె. లక్ష్మినారాయణ, జిల్లా కార్యదర్శులు ఎన్. చిన్నస్వామి, ఎన్. వెంకటేశ్వరరావు, బి. విశ్వనాథ్, బాపట్ల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జె.వినయ్, ఎ.శ్రీనివాసరావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ కె. బాబూరావు పాల్గొన్నారు.

హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ రమేష్ బాబు

ఘనంగా లక్ష్మి హాస్పిటల్ ప్రారంభం

▲ 5లో

ఐక్య పోరాటాలతో హక్కుల సాధన

ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి-కనిగిరి

ఐక్య పోరాటాల ద్వారా హక్కులను సాధించుకోవచ్చునని ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం తెలిపారు. ఎపి ఆశా కార్యకర్తల సంఘం జిల్లా మహాసభలు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు ఐక్యంగా సంఘటితమై హక్కులకై పోరాడాలన్నారు. ప్రస్తుత సమయంలో ఏ ఉద్యోగికి భద్రత లేదని పేర్కొన్నారు. ఉద్యోగులు తమ సమస్యలను లేవనెత్తిన ప్రతి సందర్భంలో వారి నోరు మూయించేలా పాలకుడు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఔట్‌సోర్సింగ్, గౌరవ వేతన కార్మికులు ,కాంట్రాక్ట్ కార్మికులు, రోజువారి వేతన కార్మికులు గురించి ఆలోచించే పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. ఆశా కార్యకర్తలు ప్రతి ఘటన ఉద్యమాల ద్వారా రాజ్యాంగం కల్పించిన తమ హక్కులను అమలు చేసుకొనేందుకు పోరాటాలు చేయక తప్పదన్నారు. అసెంబ్లీలో ఉద్యోగుల గురించి మాట్లాడేవారు లేరన్నారు. శాసన మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఉద్యోగుల, కార్మికుల,(పజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో శాసన మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు లేకుండా చేసేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితమే నేటి హక్కులని తెలిపారు. ఈ హక్కులను అమలు చేసుకోవాలంటే మరో పోరాటం ▶ 2లో

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

ప్రధమ వర్ధంతి

మంచితనానికి మారుపేరుగా,
మహోన్నత వ్యక్తిత్వంతో,
పాదిలి పరిసర ప్రాంత కళాశాల విద్యార్థులకు
దిశానిర్దేశం చేసే గ్రంధ పాలకుడిగా,
మా కుటుంబ ఉన్నతికి దిక్సూచిగా,
చిరు మందహాసంతో అందరినీ పలకరించి
ఆప్యాయత అభిమానం
కలిగిన ఎస్.వి.కే.పి డిగ్రీ కళాశాల లైబ్రేరియన్
కీర్తి శేషులు కందుల వెంకటరెడ్డి గారి
ప్రధమ వర్ధంతి సందర్బంగా వారి
జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ...
అశ్రునయనాలతో...

శ్రీ కందుల వెంకటరెడ్డి గారు
ఎస్వికెపి డిగ్రీ కళాశాల లైబ్రరీ & సైన్స్ అధ్యాపకులు.
కాశిరెడ్డి బజార్ విశ్వనాధపురం, పాదిలి.
జననం 29-10-1950. మరణం 16-12-2021.

అక్క: సూర్య కుమారి.
మేనల్లుళ్ళు:
మందలపు విజయ్ కుమార్ రెడ్డి - పద్మజ
రవీంద్రనాధ్‌రెడ్డి - సుజాత
శ్రీనివాస్ రెడ్డి - సుజాత
మేనకోడలు : కందుల సరస్వతి.
మరియు
కుటుంబసభ్యులు, బంధుమిత్రులు.

దాచుకున్న సొమ్ము దోచుకొని ఏడాదిన్నర..

చార్జిషీట్ దాఖలు ఇంకెప్పుడు?
బాధితుల ర్యాలీ

ప్రజాశక్తి-వేటపాలెం

స్థానిక కో-ఆపరేటివ్ బ్యాంక్ నిధుల గోల్‌మాల్ వ్యవహారంలో ఇంకెన్నాళ్లకు చార్జిషీట్ దాఖలు చేస్తారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఎప్పటి మాదిరిగానే బాధితులు స్థానిక చెన్నకేశవస్వామి దేవస్థానం నుంచి పట్టణ పురవీధుల్లో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని, ఏ1 ముద్దాయి శ్రీరాం శ్రీనివాసరావు బెయిల్‌ను రద్దు చేయాలని, పాలకవర్గం ఆస్తులను బహిరంగ వేలం నిర్వహించాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. గోల్‌మాల్ వ్యవహారం వెలుగు చూసి ఏడాదిన్నర దాటినా ఇంకా దర్యాప్తు పేరుతో అధికారులు ఎంతకాలం సాగదీస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే 11మంది బాధితులు మనోవేదనతో ప్రాణాలు కోల్పోయారన్నారు. కాయకష్టంతో దాచుకొన్న డబ్బులను ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని తమ డబ్బులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. 25 కోట్లు రూపాయల గోల్‌మాల్ వ్యవహారం వెలుగుచూసి 18 నెలలు గడిచినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టీపట్టనట్లు వ్యవహరించడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని బాధితులకు న్యాయం చేయాని పలువురు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.సుధాకర్‌రెడ్డి, కె శివరామకృష్ణ, జాగాబత్తుని రమేష్, వీరాంజనేయులు, రమణారెడ్డి, కృష్ణబాబు, శిఖాకొల్లి ప్రకాష్, గోపి పాల్గొన్నారు.

పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేస్తున్న బాధితులు

జిల్లాలో చంద్రబాబు పర్యటన ఖరారు

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల్లో బాపట్ల జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో టిడిపి అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా బాపట్లలో 9న, 10న చీరాలలో రోడ్‌షో చేపట్టి బహిరంగ సభల్లో మాట్లాడనున్నారు. వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు తమకు అనుకూలిస్తాయని టిడిపి నేతలు భావిస్తున్నారు. గ్రామస్థాయి నుంచి, పట్టణ వార్డులో టిడిపిని బలోపేతం చెయ్యడంలో కొంత వైఫల్యం ఉంది. అందరినా కలుపుకుని వెళ్ళడం లేదన్న విమర్శలు ఉన్నాయి. బాపట్ల, చీరాల నియోజకవర్గాలల్లో టిడిపి బలా బలాలపై టిడిపి అధినేత వద్ద సమగ్ర నివేదిక ఉన్నట్లు తెలుస్తుంది. అద్దంకి, పర్చూరు, రేపల్లే , వేమూరు నియోజవర్గాల్లో పార్టీ బలంగా ఉందని చెబుతున్నారు. చీరాల, బాపట్లలో నాయకత్వ లోపం ఉన్నట్లు భావిస్తున్నారు. టిడిపి శ్రేణుల్లో మరింత ఉత్సాహం నింపే చర్యల్లో భాగంగా దేశం అధినేత చంద్రబాబు ముందుగా బాపట్ల, చీరాల నియోజకవర్గాల్లో పర్యటన చేపట్టినట్లు తెలుస్తుంది. టిడిపి అధినేత పర్యటన విజయవంతం చేసేందుకు టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి సాంబశివరావు నేతృత్వంలో పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఐక్య పోరాటాలతో హక్కుల సాధన

(మొదటిపేజీ తరువాయి)

తప్పదన్నారు. ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత, కనీసవేతన చట్టం ప్రకారం వేతనాలు, రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్స్, పెన్షన్ సౌకర్యాలు సాధించుకోవాలన్నారు. అందుకోసం రాబోయే కాలంలో ఈ మహాసభ నుంచి మరిన్ని ఉద్యమాలు చేయాల్సి వస్తుందన్నారు. అందుకోసం ఆశా కార్యకర్తలు సన్నద్ధం కావాలన్నారు. ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి. కల్పన మాట్లాడుతూ మహిళల శ్రమను ప్రభుత్వాలు దోచుకొంటున్నాయని తెలిపారు. మహిళా కార్మికులు, ఉద్యోగుల పట్ల చిన్నచూపు చూపుచూస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. తొలుత జిల్లా నాయకురాలు రాఘవమ్మ రాఘవమ్మ పతకాన్ని ఆవిష్కరించారు. సభకు జిల్లా నలుమూలల నుంచి 250 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పిసి కేశవరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు, జనవిజ్ఞాన వేదిక నాయకులు వి మాలకొండారెడ్డి, జి శ్రీనివాసరెడ్డి, యుటిఎఫ్ నాయకులు ఖాజా రహంతుల్లా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుడు షేక్ ఖాదర్‌వలి, మహిళా సంఘం నాయకురాలు ప్రసన్న , సిఐటియు నాయకుడు రాయళ్ల మాలకొండయ్య, ఆశావర్కర్స్ యూనియన్ నాయకురాలు అంబటి అనూష తదితరులు పాల్గొన్నారు.

ఒకరు వ్యాపారం కోసం..
మరొకరు సామగ్రి కోసం వెళ్లి..

(మొదటి పేజీ తరువాయి)

జామున అద్దంకి నార్కెట్‌పల్లి హైవేలో పల్నాడు జిల్లా రొంపిచర్ల వద్ద ఆగి ఉన్న లారీని కారు ఢీకొంది. దీంతో చన్నా ప్రసాద్(40), నార్లపాటి మల్లి కార్జునరావు (39) అక్కడికక్కడే మృతిచెందారు. హరి, చంగల్‌రావుకు స్వల్పగాయాలు కాగా నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడు చన్నా ప్రసాద్‌కు భార్య ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. మల్లికార్జున రావుకు ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. వారి మృతుల మృతదేహాలను అంబులెన్స్‌లో తీసుకు రావడంతో కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి.

దేవాలయానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు వై జంక్షన్ వద్ద నిర్మిస్తున్న 95 అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహానికి ముందు ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన జరిగింది. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కోట హరిప్రసాద్, మండల ఉపాధ్యక్షురాలు కోట ప్రసన్న, కఠారి సురేంద్ర, రంగిశెట్టి ఆంజనేయులు, నర్రా వెంకట్, కోడూరి శేషబ్రహ్మాచారి, కోట శ్రీనివాసరావు, తులసి అప్పారావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, లగడపాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండ

ప్రజాశక్తి-రేపల్లె

జగనన్న సంక్షేమ పాలన దేశానికి రోల్ మోడల్‌గా ఉందని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. మండలంలోని నల్లూరిపాలెం గ్రామంలో ఆదివార సాయంత్రం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాలనలో ఎటువంటి అవకతవకలకు తావునివ్వకుండా సచివాలయ వ్యవస్థతో పారదర్శకంగా చేస్తున్నారన్నారు. పాలక పగ్గాలు చేపట్టిన మూడు సంవత్సరాలలోనే నూరు శాతం సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పేదవాని ఆర్థిక భద్రతే లక్ష్యంగా పాలన చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా నల్లూరిపాలెం గ్రామంలో 250 గృహాలను సందర్శించి ప్రభుత్వ పథకాలను వివరించటంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలకు స్థానికంగా అధికారులతో మాట్లాడి అక్కడిక్కడే పరిష్కరించారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నల్లూరుపాలెం గ్రామంలో చర్చి నిర్మాణానికి రూ.లక్ష, పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ.10,000, అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధురాలికి రూ.5,000 తక్షణ సాయం కింద మోపిదేవి అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ గాదె వెంకయ్యబాబు, ప్రముఖ వ్యాపారవేత బసవయ్య నాగేంద్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యలవర్తి వెంకట్రావు, నల్లూరుపాలెం వైసిపి ఇన్‌ఛార్జి గోరికపూడి కన్నయ్య, వార్డ్ కౌన్సిలర్ బేతపూడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్‌మస్ శాంతి ర్యాలీ

ప్రజాశక్తి-చిన్నగంజాం

కొత్తపాలెంలో క్రిస్మస్ శాంతి ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ క్యారల్స్ కన్వీనర్ మేకల మేషక్ బాబు ప్రార్థనలు చేశారు. ఆదివారం చినగంజాం, కొత్తపాలెం పంచాయతీ పరిధిలో క్రిస్మస్ క్యారల్స్ జరిగాయి. స్థానిక అంబేద్కర్ నగర్‌లో సండే స్కూల్ పూర్వ విద్యార్థిని మానస జన్మదిన వేడుకలను క్రిస్మస్ శాంతి ర్యాలీలో జరుపుకున్నారు. బొలిమెర దేవదాసు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సండే స్కూల్ చిన్నారులకు క్యాండిల్స్, టీ, స్నాక్స్ అందజేశారు. కార్యక్రమంలో వెంకట్రావు సౌల్ రాజు, చిన్న, సునంద, సుహాసిని పాల్గొన్నారు.

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S.NO.299/2021

బిట్వీన్:
కొత్త సత్యనారాయణ ....వాది
వర్సెస్
పెనుగొండ శ్యాం వెంకటకుమార్ ..... ప్రతివాది

TO
పెనుగొండ శ్యాం వెంకటకుమార్,
S/o సాంబశివరావు, హిందూ, వయస్సు 38 సంవత్సరములు, వ్యాపారం,
డోర్ నెం. 23-1-10/1, సంత బజార్,
నియర్ తెల్లగాంధీ బొమ్మ, గణేష్ జ్యూయల్లర్స్ పైన, చీరాల గ్రామము మరియు మండలం,
ప్రకాశం జిల్లా - 523155,

పై నెంబర్ దావాలో వాది మీ మీద రికవరీ అఫ్ మనీ కోసం దావా దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో మీకు ఎన్ని మార్లు సమన్లు పంపిన సదరు సమన్లు ముట్టక కాలయాపన చేయుచున్నారు అని శ్రీ కోర్టు వారు భావించి సదరు నోటీసు ఈ ప్రకటన ద్వారా జారి అగుటకు ఉత్తర్వులు జారీచేసి యున్నారు. కావున మీకు పై నెంబర్ గల దావాలో ఎటువంటి ఆక్షేపణలు ఉన్న ఎడల ది. 06-12-2022 ఉదయం 10.30 నిమి షాలకు పై కోర్ట్ వారి ఎదుట మీరు గాని మీ తరపున న్యాయవాది గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కోనవలసినది. లేని యెడల మీ పరోక్షమున దావా విచారించి తీర్మనింపబడునని తెలియపరచడం అయినది.

(కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు)

హియరింగ్ తేది: 06-12-2022.

ఇట్లు
శ్రీకాంత్ ఠాకూర్,
రామకృష్ణ ఠాకూర్
యం.అశోక్ కుమార్
ఆర్.మోహనరాణి
రామకృష్ణ.యం
జి సురేష్
కే నవీన్
న్యాయవాదులు
C/o. THAKUR;S OFFICE
చీరాల.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : Opp.చుండూరు పెట్రోల్ బంక్, అద్దంకి బస్టాండ్, ఒంగోలు

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 27.12.2022 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 397.65 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంకట తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
Andhra | Corporation

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
ఆచార్య నాగార్జున యూనివర్శిటీ క్యాంపస్,
గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522510
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు ఆంధ్రాబ్యాంక్ / కార్పొరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్‌ని రికవరీ బ్రాంచి, విజయవాడ కు బదలాయించబడినది, అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి **ది. 01-04-2021 నాటికి రూ. 22,68,86,739.76/- (అక్షరాలా ఇరవై రెండు కోట్ల అరవై ఎనిమిది లక్షల ఎనభై ఆరు వేల ఏడు వందల ముప్పై తొమ్మిది రూపాయల డెబ్బై ఆరు పైసలు మాత్రమే)** మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 21-12-2022**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేదీ, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.**

ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ క్యూబ్ ఇండియా పేపర్ మిల్స్ ప్రై.లి. మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ పిన్నమనేని హరీష్, ప్లాట్ నెం. 13, వసుదేవ గార్డెన్స్, వినుకొండ రోడ్డు, నర్సరావుపేట, గుంటూరు జిల్లా - 522601. **2) శ్రీ పిన్నమనేని హరీష్ (మేనేజింగ్ డైరెక్టర్),** తండ్రి : రవి కిషోర్, ఫ్లాట్ నెం. 301, విద్యా విహార్ అపార్ట్‌మెంట్స్, ప్రకాష్ నగర్, నర్సరావుపేట-522601. **3) శ్రీ కోట పోతురాజు (డైరెక్టర్),** తండ్రి : రామయ్య, హెచ్.నెం. 5-68, చవిటిపాలెం, సంతమాగులూరు మండలం, ప్రకాశం జిల్లా, ఎపి-523302. **4) శ్రీ యం. లక్ష్మణకుమార్ (డైరెక్టర్),** తండ్రి : రామారావు, డి.నెం. 4-3-19, కోటప్పకొండ రోడ్డు, రవీంద్ర నగర్ దగ్గర, నర్సరావుపేట - 522601. **5) శ్రీ మోటుకూరి రామారావు,** తండ్రి : ఆంజనేయులు, హెచ్.నెం. 4-319, కోటప్పకొండ రోడ్డు, రవీంద్ర నగర్ దగ్గర, నర్సరావుపేట, గుంటూరు, ఎపి - 522607. **6) శ్రీమతి మరాసు హరిత,** భర్త : పిన్నమనేని హరీష్, ఫ్లాట్ నెం. 301, విద్యా విహార్ అపార్ట్‌మెంట్స్, ప్రకాశ్ నగర్, నర్సరావుపేట - 522601 (హామీదారులు / తనఖాదారులు).

స్థిరాస్తి వివరములు

ఐటమ్ నెం. 3 : (ప్రకాశం జిల్లా, నర్సరావుపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, సంతమాగులూరు గ్రామం, లక్ష్మి శ్రీనివాస గ్రానైట్స్ ఎదురు, డాక్యుమెంట్ నెం. 335/2008, తేది : 11-01-2008) శ్రీ మోతుకూరి లక్ష్మణకుమారి, తండ్రి : రామారావు, కంపెనీ డైరెక్టర్ (వ్యవసాయ భూమినుండి వ్యవసాయేతర భూమిగా మిర్పిడి చేసిన ఎల్.నెం. ఐ.ఆర్/ఆర్‌సి.నెం. 236/2013/07, తేది : 21-11-13) గారి పేరిట ప్రకాశం జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సంతమాగులూరు గ్రామం, డి.నెం. 28/ఇ-1బి1 వద్ద ఎకరా 1.25 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు :** నర్సరావుపేట నుండి వినుకొండ వెళ్ళే రోడ్డు, **పడమర :** జె. వెంకయ్య గారి ఆస్తి కొంత వరకు మరియు కాలువ, **ఉత్తరం :** జె. మంగయ్య గారి ఆస్తి, **దక్షిణం :** యం. వెంకయ్య గారి భూమి.

రిజర్వు ధర : రూ. 56,25,000/- ధరావత్తు : రూ. 5,62,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఐటమ్ నెం. 9 : (ప్రకాశం జిల్లా, బల్లికురువ మండలం, అద్దంకి నుండి నార్కెట్‌పల్లి వెళ్ళే హైవే, వైదిన గ్రామం, డాక్యుమెంట్ నెం. 8976/2017, తేది : 18-07-2017) శ్రీ కోట పోతురాజు, తండ్రి : శ్రీ కోట రామయ్య గారి పేరిట ప్రకాశం జిల్లా, బల్లికురువ మండలం, వైదిన పంచాయితీ & గ్రామం, సర్వే నెం. 283/ఏ2 వద్ద ఎకరా 0.94 సెంట్ల విస్తీర్ణంలోని భూమికి హద్దులు : తూర్పు : షేక్ గోపి గారి భూమి, దక్షిణం : కె. అంకమ్మ గారి భూమి, పడమర : ఆర్ & బి రోడ్డు, ఉత్తరం : ఆర్. శివయ్య గారి భూమి.

రిజర్వు ధర : రూ. 21,15,000/- ధరావత్తు : రూ. 2,11,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఐటమ్ నెం. 10 : (ప్రకాశం జిల్లా, బల్లికురువ మండలం, గుడిపాడు గ్రామం, శంకరలింగం) మెస్సర్స్ క్యూబ్ ఇండియా పేపర్ మిల్స్ ప్రై.లి. పేరిట ప్రకాశం జిల్లా, బల్లికురువ మండలం, శంకరలింగం, గుడిపాడు గ్రామం, సర్వే నెం. 7/1, 7/2, 7/3, 7/4 మరియు 18/1ఎ వద్ద ఎకరా 11.10 సెంట్లు (ప్రైమరి సెక్యూరిటీ కింద ఎకరా 5.10 సెంట్లు & కొలాటరల్ సెక్యూరిటి కింద ఎకరా 6.00 సెంట్లు) విస్తీర్ణంలోని ఫ్యాక్టరీ భూమి & బిల్డింగ్. (1) డాక్యుమెంట్ నెం. 15413/2014, తేది : 15-12-2014, 2) 15414/2014, తేది : 15-12-2014, 3) 15993/2014, తేది : 26-12-2014, 4) 15992/2014, తేది : 26-12-2014) **హద్దులు : తూర్పు :** పిఎస్ఎన్ రాజు గారి ఆస్తి మరియు ఇతరుల భూమి), **పడమర :** పిఎస్ఎన్ రాజు గారి ఆస్తి మరియు ఇతరుల భూమి, **ఉత్తరం :** నక్కల రోడ్డు మరియు కొండ, **దక్షిణం :** ఏల్చూరి సుబ్బారావు గారి ఆస్తి. **పైన పేర్కొన చిరునామా నందు మెస్సర్స్ క్యూబ్ ఇండియా పేపర్ మిల్స్ ప్రై.లి. కి చెందిన ప్లాంట్. మెషినరీ తో సహా.**

రిజర్వు ధర : రూ. 20,04,09,000/- ధరావత్తు : రూ. 2,00,40,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **www. unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారి / ఛీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం **Mail ID:arb.vijayawada@unionbankofindia.bank**లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు

చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహాబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 03-12-2022
ప్రదేశం : గుంటూరు

ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

Ph: 08592-233005

ది గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారులు మరియు క్యూరర్ల సహకార మార్కెటింగ్ సంఘము లిమిటెడ్, భాగ్యనగర్ 1వ లైను- ఒంగోలు.

మహాజన సభ సమావేశము

ది గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారుల మరియు క్యూరర్ల సహకార మార్కెటింగ్ సంఘము లిమిటెడ్, ఒంగోలు యొక్క మహాజన సభ తేది 18-12-2022 ఆదివారం ఉదయం గం.10-00 లకు సంఘ ప్రధాన కార్యాలయము నందు అధ్యక్షులు శ్రీ తాటిపర్తి సుబ్బారెడ్డి గారి అధ్యక్షతన జరుగును. కావున మహాజన సభ్యులు అందరూ హాజరు కావలసినదిగా కోరడమైనది.

అత్యవసర సేవలకు 108 కృషి

ప్రజాశక్తి-చీరాల

మాట్లాడుతున్న 108 ఫీల్డ్ మేనేజర్లు

ప్రజలందరికీ అత్యవసర సేవలను అందించేందుకు 108 అధికారులు, సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని 108 ఫీల్డ్ మేనేజర్లు ప్రసాదరాజు, అరుణ్ కుమార్ పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆది వారం బాపట్ల జిల్లాలోని పలు చోట్ల 108 వాహనాలను పరిశీలించారు. తొలుత చీరాల, కారంచేడు వాహనాలను పరిశీలించారు. ఆయా వాహనాల పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పలు దస్త్రాలను పరిశీలించి సిబ్బందికి సూచనలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహన పనితీరును ఎప్పటికప్పుడు తెలుసుకుని చిన్నచిన్న మరమ్మతులను వెంటనే చేసుకోవాలని సూచించారు. నిరంతరం వాహనం కండీషన్ సక్రమంగా ఉండేటట్లు చూసుకోవాలని చెప్పారు. వీరి వెంట ఈఎంటీ కత్తి సురేష్, ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి కుర్చీలు అందిస్తున్న రోటరీ నాయకులు

గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని బాపట్ల వైసిపి పట్టణ అధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాశరావు అన్నారు. ఆదివారం బాపట్ల శాఖ గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రోటరీ వారు గ్రంథాలయాలకు కుర్చీలను ఇవ్వటం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ సీనియర్ సభ్యులు బుర్లె రామసుబ్బారావు, రాంబాబు, ఉపేంద్ర గుప్త, రమేష్, కొల్లా శ్రీనివాసరావు, అనిల్, గ్రంథాలయ అధికారి శివాజీ, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-చీరాల: మండలంలోని ఈపురిపాలెం పంచాయతీలో సిండికేట్ బేవర్స్ కాలనీలో కృతి ఫౌండేషన్ తెనాలి వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుంట శ్రీనివాసరావు పలువురు మాట్లాడారు. కృతి ఫౌండేషన్ సహకారంతో అన్ని రకాల వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా కంటి పరీక్షలు నిర్వహించి పలువురికి ఉచితంగా కళ్లజోళు పంపిణీ చేయడం హర్షణీయమని తెలిపారు. సేవా కార్యక్రమంతో ప్రజల్లోకి వచ్చి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి చేయూతనందిస్తున్న కృతి ఫౌండేషన్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

వృకాస జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

వ్యవసాయ కార్మిక సంఘం జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-మేదరమెట్ల: మండలంలో మేదరమెట్ల ఎస్టీ కాలనీలో ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఎం ఆంజనేయులు మాట్లాడుతూ ఈ నెలలో 8,9,10 తేదీలలో జంగారెడ్డిగూడెంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. సంఘ సభ్యులు పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొన్న బైక్

- ఒకరు మృతి..
- మరొకరి పరిస్థితి విషమం
- కోనంకి వద్ద ఘటన

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

డివైడర్‌ను బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరొక వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన మార్టూరు సమీపంలోని కోనంకి వద్ద ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మార్టూరు అంబేద్కర్ కాలనీకి చెందిన పల్లపాటి నాగరాజు(45) పంగులూరు మండలం ముప్పవరం ఎస్‌సి కాలనీకి చెందిన తన సమీప బంధువైన కొండ్రు శ్యాంసన్‌తో కలిసి తన బైక్‌పై ముప్పవరం వెళుతున్నారు. వీరి బైక్ కోనంకి ఫ్లై ఓవర్ బ్రిడ్జి దాటగానే ముందు చక్రం ఒక్కసారిగా పంచర్ అవడంతో బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న డివైడర్‌ను ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు నాగరాజు ఎగిరి సర్వీస్ రోడ్డులో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడ్డ శ్యాంసన్‌ను 108 సిబ్బంది నాగేశ్వరమ్మ, లింగరాజు ముందుగా మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలకు తరలించారు. ఎస్ఐ రవీంద్రారెడ్డి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మృతిచెందిన నాగరాజు, తీవ్రంగా గాయపడ్డ శ్యాంసన్

ఘొల్లుమన్న అంబేద్కర్ కాలనీ

ఇంటికి వచ్చిన చుట్టాన్ని వదిలిపెట్టి వస్తానని బయటికి వెళ్లిన నాగరాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని తెలియడంతో మార్టూరు అంబేద్కర్ కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ శ్యాంసన్ పరిస్థితి కూడా విషమంగా ఉండటంతో అతడి బంధువులు మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు పెద్దఎత్తున చేరుకున్నారు. వారు విలపించిన తీరు పలువురిని కలిచివేసింది.

దొంగనోట్ల కేసులో ఆ వ్యక్తే కీలకం?

ప్రజాశక్తి-పంగులూరు

దొంగ నోట్ల కేసులో ఆరికట్ల వారి పాలెం గ్రామానికి చెందిన వ్యక్తి కీలకమని పలువురు భావిస్తున్నారు. ఈ ప్రాంతంలో దొంగ నోట్ల చలామణిలో, అతనే కీలకంగా వ్యవహరిస్తున్నాడని, మొదటి నుంచి దొంగ నోట్ల చలామణి అతని ప్రవృత్తిగా ఉందని, పలువురు చర్చించుకుంటున్నారు. దొంగ నోట్ల విషయమై శుక్రవారం రాత్రి పంగులూరులో ఇద్దరినీ, ఆరికట్ల వారి పాలెంలో ఒకరిని విజయవాడ క్రైమ్ బ్రాంచ్‌కి చెందిన పోలీసులు అదుపులోకి తీసుకొని వెళ్లిన సంగతి పాఠకులకు తెలిసిందే. వీరితోపాటు దొంగ నోట్ల ముద్రణ యంత్రం కూడా స్వాధీనం చేసుకున్నారు. అయితే పంగులూరు పరిసర ప్రాంతాల్లో, గత కొంతకాలంగా దొంగ నోట్లు చలామణి అవుతున్నాయని, ఈ వ్యవహారంలో ఆరికట్ల వారి పాలెంకి చెందిన వ్యక్తిదే ప్రధాన పాత్ర అని అంటున్నారు. ఈ వ్యక్తి స్వగ్రామం ఒంగోలు సమీపంలోని ఉలిచి గ్రామం కాగా, అరికట్ల వారి పాలెం అమ్మాయిని పెళ్లి చేసుకొని, ఇక్కడే స్థిరపడినట్లు తెలుస్తోంది. ఇతను మొదట బిఎస్ఎఫ్‌లో పనిచేసేవాడని, సెలవులు కాలంలో ఇంటిదగ్గర పేకాట ఆడుతూ, జులాయిగా తిరిగేవాడిని పలువురు చెబుతున్నారు. పేకాట ఆడే సమయంలో, తోటి ఆటగాళ్లతో జరిగిన వివాదంలో, ఒక వ్యక్తిని హత్య చేసి, అందుకుగాను 13 సంవత్సరాల పాటు జైలు శిక్ష అనుభవించినట్లు తెలుస్తోంది. జైలు జీవితం అనంతరం, ఆరికట్ల వారి పాలేనికి మకాం మార్చి, దొంగ నోట్ల మార్పిడి పనిలో ఉన్నాడని, ఒకసారి దొంగ నోట్ల విషయమై పోలీసులు అరెస్ట్ చేయగా, రెండేళ్ల పాటు జైల్లో ఉండి బెయిలుపై వచ్చినట్లు పలువురు చెబుతున్నారు. జైలు నుంచి వచ్చినా కూడా తనలో మార్పు రాలేదని, మళ్లీ దొంగ నోట్ల చలామణిలోనే తిరుగుతున్నాడని అంటున్నారు. దొంగనోట్ల చలామణిలో తన సంబంధాలు విస్తృత పరుచుకొని, వివరకు నోట్లు ప్రింట్ చేసే యంత్రాన్ని కూడా తీసుకొచ్చి, పంగులూరులో పెట్టాడని, వివరకు పోలీసులకు చిక్కారని అంటున్నారు. ఆ వ్యక్తి పూర్తిగా దొంగనోట్ల చెలామణి పనిలో ఉంటున్నాడని పలువురు చర్చించుకుంటున్నారు.

దూసుకెళ్తా..

బాపట్ల నియోజకవర్గంలో స్పీడు పెంచిన కోన

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బాపట్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోన రఘుపతి 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం ద్వారా స్పీడు పెంచారు. ఇప్పటికే 80 రోజులు పూర్తి చేసుకొని ప్రజల్లో మమేకమవుతూ ముందుకు దూసుకెళుతున్నారు. నియోజకవర్గ పరిధిలోని కర్లపాలెం మండలంలో గత కొన్ని రోజులుగా అనేక గ్రామాలు చుట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు మూడు సంవత్సరాల ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు వివరించారు. నియోజకవర్గ పరిధిలో వేగంగా జరుగుతున్న అభివృద్ధి ఫలాలు ఇప్పటికే ప్రజలు అనుభవిస్తున్నారు. బాపట్ల జిల్లా సాకారంతో పాటు మెడికల్ కళాశాల, బైపాస్ రోడ్డు, రోడ్ల విస్తరణ, సచివాలయాల నిర్మాణం, ఆర్‌బికేల ఏర్పాటు, అర్బన్ హెల్త్ సెంటర్‌లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లు వంటి నిర్మాణాలు పలు దశల్లో ఉన్నాయి. గ్రామాల్లో మంచి నీటి పథకాలు పూర్తయ్యాయి. అలాగే పలు పథకాలు అన్ని వర్గాలకు అందిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నాడు నేడు ద్వారా పనులు జరుగుతున్నాయి. అలాగే తీర ప్రాంతం అభివృద్ధికి సన్నాహాలు చేపట్టారు. టూరిజం అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధమయ్యాయి. సూర్యలంక తీరం జిల్లాలో అత్యంత ఎక్కువ సంఖ్యలో పర్యాటకులు వచ్చే కేంద్రంగా విరాజిల్లుతోంది. కార్తీక మాసం సందర్భంగా అక్కడ చేసిన ఏర్పాట్లు ఆయా వర్గాల ప్రశంసలు పొందింది. అలాగే అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎకో టూరిజం కేంద్రం వచ్చింది. ఈ కేంద్రంలో పర్యాటకుల కోసం బీచ్ సఫారీ, సైక్లింగ్, రూమ్స్ వంటి సౌకర్యాలు కల్పించారు. సముద్ర ప్రాంతంలో మడ అడవులు పెంపకం కోసం

ట్రాక్టర్ నడుపుతున్న కోన రఘుపతి

అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. జిల్లాలోని తీర ప్రాంతాలన్నింటి దగ్గర మడ అడవులను అభివృద్ధి చేస్తున్నారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఫిష్ ఆంధ్ర కేంద్రాలు వచ్చాయి. ప్రజలకు అందుబాటులో ధరలు ఉన్నాయి. అలాగే మత్స్య సంపద పెరిగేలా పనులు చేస్తున్నారు. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో పూల పెంపకం రైతులకు ఎకరాకు రూ.6,500 సహకారం అందిస్తున్నారు. ఒక వైపు జిల్లా కేంద్రంగా బాపట్ల పట్టణంలో రోడ్ల విస్తరణ జరుగుతోంది. పట్టణంగా ఉన్న బాపట్ల నగరంగా రూపు దిద్దుకుంటుంది. భవిష్యత్తులో చీరాల బాపట్ల కలిపి కార్పొరేషన్ దిశగా ఆలోచనలు ఉన్నాయి. అదే గనుక జరిగితే ఈ ప్రాంతం మరో నగరంగా మారే అవకాశం మెండుగా ఉంది. అనేక రకాలు సహజ సిద్ధ వనరులు ఉన్న ఈ ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే కోన కృషి అందరూ గుర్తిస్తున్నారు. అలాగే ఆయన ఇప్పటికే పలు గ్రామాల్లో తిరుగుతూ ప్రజల్లో ఉన్నారు.

పొగాకు బ్యారన్లు అగ్నికి ఆహుతి

రూ.6 లక్షల ఆస్తి నష్టం

ప్రజాశక్తి-పొదిలి: మండలంలోని కుంచెపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం ప్రమాదవశాత్తు నిప్పు రవ్వలు చెలరేగి రెండు పొగాకు బ్యారన్లు దగ్ధమైన సంఘటన జరిగింది. గ్రామానికి చెందిన రైతు బాదం ఇంద్ర సేనారెడ్డి తాను పండించిన పొగాకును క్యూరింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు రావడంతో అక్కడ ఉన్నవారు ఒక్కసారిగా పరుగులు తీశారు. తేరుకున్న వారు మంటలను ఆర్పే ప్రయత్నాలు చేశారు. అయినప్పటికీ రెండు బ్యారన్‌లు పక్కపక్కనే ఉండటంతో మంటలు వ్యాపించాయి. ప్రమాదవార్త తెలుసుకున్న కనిగిరి అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే బ్యారన్లలోని ఆకు పూర్తిగా కాలిపోయింది. దీంతో రెండు బ్యారన్‌లపై సుమారు ఆరు లక్షల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోతున్నారు.

చెరుకూరులో రోశయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

అజాతశత్రువు రోశయ్య

ప్రజాశక్తి-పర్చూరు: మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య అజాత శత్రువని, నైతిక విలువలు కలిగిన రాజకీయ నాయకుడని మాజీ జడ్పీటీసీ సభ్యురాలు దాసరి ఉషారాణి కొనియాడారు. పర్చూరు మండలం చెరుకూరులో రోశయ్య ప్రథమ వర్ధంతి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. రోశయ్య సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొణిజేటి రోశయ్య జిల్లా సాధన కమిటీ కన్వీనర్ మామిడిపాక హరిప్రసాద్, మాజీ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆలపాటి చంద్రమోహన్, భావన్నారాయణ, టిడిపి మండల మాజీ అధ్యక్షులు షేక్ జమాలుద్దీన్, కె రామకృష్ణ, కె రాంబాబు, టిడిపి మండల అధ్యక్షులు షేక్ షంషుద్దీన్, షేక్ హుస్సేన్, దాసరి రామకృష్ణ, కె వెంకట్, షేక్ మాబుల్లా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్: మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ప్రథమ వర్ధంతి వేడుకలు ఇంకొల్లు మండల ఆర్యవైశ్య సంఘం, వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి మేనేజింగ్ కమిటీ, వాసవీక్లబ్ ఇంకొల్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. బొమ్మల సెంటర్‌లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రోశయ్య చేసిన సేవలను కొనియాడారు. ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

జయహో బీసీ మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్, కౌన్సిలర్లు

జయహో బీసీ మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-చీరాల

ఈ నెల 7వ తేదీన విజయవాడ స్టేడియంలో జరగనున్న జయహో బిసి మహాసభను నియోజకవర్గ ప్రజలు జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్లో జయహో బీసీ మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు సూచన మేరకు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సూరగాని లక్ష్మి, స్వాతి, బత్తుల అనిల్, మించాల సాంబశివరావు, కీర్తి వెంకట్రావు, గోలి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎంఎం కొండయ్య

సేవలో ముందుండాలి: ఎంఎం కొండయ్య

ప్రజాశక్తి-చీరాల

సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ ముందుండి భాగస్వామ్యం కావాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య అన్నారు. ఎన్టీఆర్ జయంతి కార్యక్రమాల్లో భాగంగా అభిమాన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక మహిళా మండలి వృద్ధుల ఆశ్రమంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎం కొండయ్య మాట్లాడుతూ సినీ రంగంలో ఎంతగానో అభిమానం చూపిన రాష్ట్ర ప్రజలకు తనవంతు బాధ్యతగా మంచి పరిపాలన అందించాలని తెలుగుదేశం పార్టీని నిర్మించి ప్రజలకు సేవ చేసిన ఘనత ఎన్టీఆర్‌దే అని కొనియాడారు. ఎన్టీఆర్ అభిమాన సంఘాన్ని ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయమని, వారు చేసే మంచి కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అన్నివేళలా అందిస్తానని ఆయన అన్నారు. అనంతరం ఆయన దుప్పట్లు పంపిణీ చేసి భోజనాలను స్వయంగా వడ్డించారు. ఆయన వెంట అభిమాన సంఘ ప్రతినిధులు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.


దివ్యజ్యోతిని ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

పలువురికి గొట్టిపాటి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-అద్దంకి: అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పలు శుభకార్యాలకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అద్దంకి మండలం నాగులపాడు గ్రామ వాస్తవ్యులు మంగమూరి సురేష్‌బాబు శ్రీదేవి దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా హాజరై వధువు దివ్యజ్యోతి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని కొటికలపూడి గ్రామంలో చిలుకూరి సుబ్బారావు భూలక్ష్మి దంపతుల కుమారుని వివాహం సందర్భంగా హాజరై వరుడు గోపీప్రసాద్, పూర్ణలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అద్దంకి మండలంలోని బొమ్మనంపాడు గ్రామ వాస్తవ్యులు గుర్రం జనార్దనరావు విజయలక్ష్మి దంపతుల కుమారుని వివాహం సందర్భంగా హాజరై వరుడు వీరేంద్రనాథ్‌కు ఆశీస్సులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న ఘంటసాల వేదిక ప్రతినిధులు

శతాబ్ది గాయకుడు ఘంటసాల

ప్రజాశక్తి-చీరాల: ఘంటసాల వెంకటేశ్వరరావు శతాబ్ది గాయకుడు అని ఘంటసాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఘంటసాల శత జయంతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం స్థానిక పేరాల మార్కెట్ సెంటర్‌లో ఉన్న ఘంటసాల విగ్రహం వద్ద ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక వాహనంతో శతాబ్ది గాయకుడు ఘంటసాల గేయాలను ఆలపిస్తూ చైతన్య కళా యాత్రను నిర్వహించారు. ఘంటసాల గురించి ప్రజల అవగాహన కల్పించేందుకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘంటసాల భారత స్వాతంత్ర్య సమర యోధుల్లో ఒకరని, సుమారు 18 నెలల జైలు శిక్ష అనుభవించారని, అనేక దేశభక్తి, స్వాతంత్ర్యోద్యమ గీతాలను ఆలపించారని అన్నారు. కార్యక్రమంలో కోట ఝాన్సీ, గాదె హరిహరరావు, సింహాద్రి, మనోహర్ లోహియా తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు నీళ్లు

కాజ్‌వే నిర్మాణంలో నాసిరకం ఇసుక

ప్రజాశక్తి-పంగులూరు

పంగులూరు గ్రామానికి చెందిన ఇసుక వాగుపై, నిర్మిస్తున్న కాజ్ వే నిర్మాణంలో నాసిరకం ఇసుక వాడుతున్నారు. కాజ్‌వేకు రెండు వైపులా నిర్మించే గోడల నిర్మాణానికి, ఈ నాసిరకం ఇసుక వాడుతున్నారు. ఇందులో కొంత సముద్రపు ఇసుక వాడుతుండగా, కొంత స్థానికంగా వాగులలో దొరికే ఇసుకను వాడుతున్నారు. ఈ ఇసుకలో ఎక్కువ శాతం మట్టి కనిపిస్తోంది. మండల కేంద్రమైన పంగులూరు నుంచి ఇసుక వాగు మీదుగా జనకవరం, కొండమూరు నుంచి రేణింగవరం ఫ్లైఓవర్ వరకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. 9.53 కిలోమీటర్ల పొడవున్న ఈ రోడ్డు నిర్మాణానికి, 7.21 లక్షల రూపాయలను మంజూరు చేశారు. ఈ రోడ్డు నిర్మాణం 2023 ఫిబ్రవరి 20వ తేదీ లోపు పూర్తి కావాల్సి ఉంది. ఈ రోడ్డులో పంగులూరు-జనకవరం గ్రామాల మధ్య ఇసుక వాగుపై, 40 మీటర్ల పొడవు గల కాజ్ వే నిర్మించాల్సి ఉంది. ప్రస్తుతం ఈ కాజ్‌వే నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయి. అయితే

పంగులూరు ఇసుక వాగుపై నిర్మిస్తున్న కాజ్‌వే

ఇందులో గోడలు నిర్మించేందుకు ఉపయోగించే కాంక్రీట్‌లో నాసిరకం ఇసుకను వాడుతున్నారు. రెండు రకాల ఇసుకను మిక్స్ చేసి కాంక్రీట్‌లో వాడుతున్నారు. గోడల నిర్మాణంలో 8 ఎంఎం సైజు ఇనుప తీగను వాడుతున్నారు. పునాదిలో నాలుగు అడుగులు వెడల్పు, పైకి వచ్చేసరికి అడుగున్నర వెడల్పున ఉంటున్న ఈ గోడ నిర్మాణంలో, 8 ఎంఎం ఇనుప చువ్వను వాడటం పట్ల పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం 12 ఎంఎం చువ్వను అయినా వాడాలని, లేకపోతే ఈ గోడలు పటిష్టంగా ఉండవని అంటున్నారు. ఈ విషయమై పిఐయు డిపార్ట్‌మెంట్ ఏఈ

కాజ్‌వే నిర్మాణంలో వాడుతున్న నాసిరకం ఇసుక

హుస్సేన్‌రావును 'ప్రజాశక్తి' వివరణ కోరగా ఇసుక ధరలు పెరిగినందు వల్ల రెండు రకాల ఇసుకను వాడుతున్నట్లు తెలిపారు. గోడల నిర్మాణంలో 8 ఎంఎం చువ్వను నిబంధనల ప్రకారం వాడుతున్నామని అన్నారు. ఇప్పటికైనా ఈ నిర్మాణాన్ని అధికారులు పరిశీలించి, నాసిరకం ఇసుకను తొలగించి, మంచి ఇసుకను వాడాలని పలువురు కోరుతున్నారు. గోడల నిర్మాణంలో కూడా 12 ఎంఎం ఇనుప చువ్వను వాడితే, కాజ్‌వే నిర్మాణం పది కాలాలపాటు ఉంటుందని, లేకపోతే తక్కువ కాలంలోనే శిథిలమవుతుందని ప్రజలు అంటున్నారు.

కార్మిక సంక్షేమ బోర్డును కాపాడుకుందాం

ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌వి నరసింహారావు

ప్రజాశక్తి-రేపల్లె

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును కాపాడుకుందామనిఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌వి నరసింహారావు డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) బాపట్ల జిల్లా మహాసభ సందర్భంగా స్థానిక నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డుని నిర్వీర్యం చేసే ప్రభుత్వ కుట్రను మానుకోవాలని కోరారు. ముందుగా సీతారామయ్య కల్యాణ మండపంలో జరిగిన సంఘం మహాసభలో 14 మందితో నూతన బాపట్ల జిల్లా కమిటీ ఏర్పడింది. అధ్యక్షుడుగా పి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జె ధర్మరాజు ఎన్నికయ్యారు. కోశాధికారిగా ఎస్‌కె కేరుల్లా ఖాన్, గౌరవ అధ్యక్షుడుగా

బహిరంగ సభలో మాట్లాడుతున్న నరసింహారావు

సీహెచ్ మణిలాల్ మరో 14 మందితో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అనంతరం నెహ్రూ బొమ్మ వద్ద జరిగిన బహిరంగ సభలో ఆర్‌వి నరసింహారావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు చేసి భవన నిర్మాణ సంక్షేమ బోర్డును సాధించుకుంటే రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ నిధులను పక్కకు మళ్లించి మోసం చేస్తున్నదని విమర్శించారు. సంక్షేమ బోర్డు డబ్బులను వివిధ పథకాల పేరుతో పక్కకు మళ్లించడమంటే 35 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలని మోసం చేయడమేనని విమర్శించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మణిలాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక సమస్యతో కార్మికులు ఆత్మహత్యలు చేసుకొన్న చరిత్ర ఈ ప్రభుత్వానికే మిగులుతుందని విమర్శించారు. ఈ మహాసభలో భవన నిర్మాణ కార్మిక సంఘము అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు పి శివారెడ్డి, నగరం మండలం అధ్యక్షుడు ఎం చంద్రరావు, నిజంపట్నం అధ్యక్షుడు ఎం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవే 'ఏలూరి' లక్ష్యం

530 మందికి కంటి వైద్య పరీక్షలు ● 225 మందికి చికిత్సకు సిఫారసు

ప్రజాశక్తి-పర్చూరు

రాజకీయాలకతీతంగా ప్రజాసేవ లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని వక్తలు పేర్కొన్నారు. ఆదివారం పర్చూరు మండలం చెరుకూరు గ్రామంలో ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్స్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. తొలుత నందమూరి తారక రామారావు, ఏలూరు నాగేశ్వరరావు చిత్రపటాలకు పూలమాల వేసిన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఉషారాణి, మండల పార్టీ అధ్యక్షులు షేక్ షంషుద్దీన్, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి షేక్ జమాలుద్దీన్, మాజీ మండలాధ్యక్షుడు మంచం హరిబాబు, మామిడిపాక ప్రసాద్ ప్రసాద్, దాసరి రామకృష్ణ ప్రసంగించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో గత 15 ఏళ్లగా ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. లక్ష మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడం లక్ష్యంగా దీక్షబూని నిరంతరం క్యాంపులు నిర్వహిస్తున్న తీరు అభినందనీయమని అన్నారు. తనకున్న దానిలో సమాజ శ్రేయస్సుకు కొంత

చెరుకూరులో కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

కేటాయిస్తూ ప్రజానేతగా ఎదిగారన్నారు. అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏలూరి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. వైద్య శిబిరానికి మొత్తం 530 మంది హాజరు కాగా 225 మందికి కంటి శస్త్ర చికిత్సలకు వైద్యులు సిఫార్సు చేశారు. క్యాంపునకు హాజరైన వారికి బీపీ, రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మక్కెన శేఖర్‌బాబు, కామేపల్లి హరిబాబు, మైనారిటీ సెల్ నాయకులు హుస్సేన్, ఎంపిటిసి పుల్లెల పద్మావతి, పర్చూరు నగర అధ్యక్షుడు అగ్ని గుండాల వెంకటకృష్ణ, నాయకులు ఆదినారాయణ, అబుబాకర్, కొమ్మనబోయిన నాగేశ్వరరావు, ఎర్రాకుల శ్రీనివాసరావు, సామేలు, చందర్‌రావు, నాగరాజు, బషీర్, కట్టా రాజు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ కృష్ణయ్య

నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

ప్రజాశక్తి-పర్చూరు: ప్రభుత్వ రంగ పౌరసరఫరాల శాఖలో పనిచేస్తున్న ముఠా కార్మికుల్ని నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం పర్చూరులోని సివిల్ సప్లైస్ హమాలీల గూడెం వద్ద జరిగిన బాపట్ల జిల్లా సివిల్ సప్లై ముఠా యూనియన్ జిల్లా మహాసభలో మాట్లాడుతూ నిత్యం బియ్యం పంపిణీలో కీలకంగా పనిచేస్తున్న హమాలీల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వ తీసుకున్న చర్యలు నామమాత్రమే అని అన్నారు. పెరిగిన కూలి రేట్లు సంవత్సరమైనా ఇంతవరకు ఆ పెరుగుదల అమలు చేయలేదని, కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. జిల్లాలో ప్రభుత్వం వెంటనే సొంత గోడౌన్లు లేని చోట సొంత గోడౌన్లు నిర్మించాలని, కనీస సౌకర్యాలైన విశ్రాంతి గది, సైకిల్ స్టాండు, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ ఎఫ్‌సిఐలో మాదిరి హమాలీ కార్మికులందరికీ నెలవారి జీతాలు ఇవ్వాలని, కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర చట్టాన్ని ప్రభుత్వం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం బాపట్ల జిల్లా సివిల్ సప్లై శాఖలో పనిచేస్తున్న ముఠా కార్మికులు నూతన కమిటీ ఏర్పాటు చేశారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా సిహెచ్ మజుందార్, అధ్యక్షులుగా రత్నరాజు, ప్రధాన కార్యదర్శిగా ఓ ప్రసాదు, జిల్లా కోశాధికారిగా సునీల్ కుమార్ ఎంపికయ్యారు. ఈ మహాసభలో డి వీరాంజనేయులు ఎస్‌కె కాలుషావలి, మార్తబాబు, నాయకులు కె శ్రీనివాసరావు, హమాలీ యూనియన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మిహాస్పటల్ ప్రారంభం

-తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలని సూచించిన సీనియర్ వైద్యులు
-ఆధునిక పరిజ్ఞానమే ఇపుడు కీలకం -ప్రముఖ వైద్యులు పి.రమేష్‌బాబు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

రిమ్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన లక్ష్మి హాస్పిటల్ నూతన భవనాన్ని రమేష్‌హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.రమేష్‌బాబు ఆదివారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకకు పలువురు ప్రముఖ సీనియర్ వైద్యులు హాజరయ్యారు. లక్ష్మిహాస్పిటల్ యజమానులు అబ్బూరి లక్ష్మి నారాయణ, డాక్టర్ అబ్బూరి రవీంద్రబాబు, రాజ్యలక్ష్మి కార్యక్రమానికి హాజరైన అతిథులకు, వైద్యులకు ఘనస్వాగతం పలికారు. వివిధ విభాగాలను సీనియర్ వైద్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ వైద్యవృత్తిలో నిబద్ధత కీలకమన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికిప్పుడు సంతరించుకుని ముందుకు పోతే రోగులకు మరిన్ని సేవలు అందించవచ్చాన్నారు. రవీంద్రబాబు 8ఏళ్ల క్రితం ఆసుపత్రిని ఏర్పాటు చేస్తే తానే ప్రారంభించానని గుర్తు చేస్తూ ఆయన నిబద్ధతను కొనియాడారు. కొత్త భవనాన్ని తానే ప్రారంభించే అవకాశం రావడం సంతోషకరమన్నారు. సీనియర్ వైద్యులు డాక్టర్ ఎన్.రంగారావు మాట్లాడుతూ వైద్యం వ్యాపారంగా మారిందన్నారు. ఈ తరుణంలో పేదలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందించే ఆలోచనతో ముందుకు సాగాలన్నారు. ఈపాటికే తక్కువ ఖర్చుతోనే వైద్యం చేస్తున్నారనే ముద్ర కూడా ఉందని గుర్తు చేశారు. మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ పివి. సుధాకర్ మాట్లాడుతూ డాక్టర్ రవీంద్ర బాబు ఎంతో నిబద్ధత కలిగిన వైద్యులుగా ఉన్నారని అభినందించారు. దూరప్రాంతాలకు వైద్యం కోసం వెళ్ల కుండా ఇక్కడే ఆధునిక వైద్యపరిజ్ఞానంతో ఆసుపత్రిని ఏర్పాటు చేయడం పేదలకు మంచి అవకాశమన్నారు. రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్‌నాయక్ మాట్లాడుతూ అన్ని ఆధునిక సదు పాయాలతో వైద్యశాల ఏర్పాటు చేసిన రవీంద్రబాబును అభినందించారు. పేదలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలని సూచించారు. డాక్టర్ నల్లూరి రాఘవరావు మాట్లాడుతూ ప్రస్తుతం వైద్యం ఖరీదైపోయిందన్నారు. ఇదే సమయంలో వైద్య రంగంలో బీమా సౌకర్యాలను వినియోగించుకుంటే తక్కువ ఖర్చుతోనే వైద్యం అందుతుందన్నారు. డాక్టర్ డి.తిరుమలరెడ్డి మాట్లాడుతూ ఆధునిక పరిజ్ఞానంతో ఆసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హృదయ నాథ్, డాక్టర్ రవీంద్ర, పలువురు సీనియర్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాల ప్రారంభిస్తున్న రిమ్స్ వైద్యకళాశాల ప్రిన్సిపల్

మాట్లాడుతున్న డాక్టర్ అబ్బూరి రవీంద్రబాబు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డాక్టర్ రంగారావు

మిరప రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి - దొనకొండ:

తెగుళ్ల బారినపడి పంట నష్టపోయిన మిరప రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని ఏపి రైతుసంఘం నాయకులు కెవివి ప్రసాద్ అన్నారు. మండలంలోని రుద్రసముద్రం గ్రామంలో సాగు చేసిన మిరప పంటను ఏపీ రైతు సంఘం నాయకులు కేవీవీ ప్రసాద్, దేవండ్ల శ్రీనివాస్‌తో కలిసి ఆదివారం పరిశీలించారు. లక్షలు ఖర్చు చేసి సాగు చేసిన మిరప కాపు చేతికొచ్చే సమయంలో కుచ్చు ముడత తెగులు సోకడంతో దిగుబడి తగ్గటమే కాక వచ్చిన పంట సైతం తాలు కాయ కింద మారే అవకావం ఉందని, శ్రమకు తగిన ఫలితం రాకుండా అధిక నష్టం వాటిల్లుతుందని రైతులు వారి ముందు వాపోయారు. ఈ సందర్భంగా కేవీవీ ప్రసాద్ మాట్లా డుతూ ఎకరాకు 30 క్వింటాళ్ళు రావాల్సిన పంట కుచ్చు ముడుతతో 5 క్వింటాళ్లు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవా ల్సిన బాధ్యత ప్రభుత్వానిదేని అన్నారు. రానున్న వారం, పదిరో జుల్లో ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించేలా ప్రకటన చేయాలని, లేనిపక్షంలో ఈ ప్రాంత మిర్చి రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. వారి వెంట రైతు సంఘం నాయకులు గురుమూర్తి, కూరేటి బాలయ్య, రైతులు శ్రీరామయ్య, కటారి లక్ష్మయ్య, బచ్చలకూరి నాగయ్య, పదరా వెంకటయ్య, చిన్నతాతయ్య తదితరులున్నారు.

మిరపను పరిశీలిస్తున్న రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రసాద్

తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

తీగలేరు ద్వారా చిన్నగుడిపాడు చెరువుకు
నీటి సరఫరా చేయాలి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

వెలుగొండ ప్రాజెక్టు తీగలేరు కాలువ ద్వారా చినగుడిపాడు చెరువుకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గాలి వెంకట రామిరెడ్డి అన్నారు. ఆదివారం నీటిసమస్యలపై తహశీల్దార్ వేణుగోపాల్‌ను కలిసి రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దోర్నాల మండలంలోని గంటవానిపల్లి, హసనాబాదు, దోర్నాల, జమ్మి దోర్నాల, చిన్నగుడిపాడు, రామచంద్రకోట, అగ్రహారం, పెద్దారవీడు మండలంలోని రామాయపాలెం, సానికవరం, చెర్లోపల్లి, ప్రగళ్లపాడు, చాట్లమడు గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటినట్లు చెప్పారు. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి బోర్లు వేసినా ప్రయోజనం లేదన్నారు. ఈ నేపథ్యంలో వెలుగొండ ప్రాజెక్టు తీగలేరు కాలువ ద్వారా చిన్నగుడిపాడు చెరువుకు వచ్చే వాగును ఐకముక్కల పరిధిలో జంగిలి పిచ్చయ్య పొలం వద్ద మూసివేశారని చెప్పారు. ఈ వాగును పునరుద్ధరించిన చిన్నగుడిపాడు చెరువుకు నీళ్ల వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - దొనకొండ

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-89 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం జరిగింది. అనాటి గురువులు ఆదినారాయణ, ప్రసాద్, బాలరాజు, యలమంద, రవినాథ్‌రెడ్డిలకు పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ఆత్మీయ విందులో పాల్గొన్నారు. వెయిట్ లిఫ్టర్, పూర్వ విద్యార్థి కరణం మల్లేశ్వరి పేరు మీద నిర్మిస్తున్న క్రీడా ప్రాంగణానికి గేటు ఏర్పాటు చేసేందుకై విరాళాలు అందజేస్తామని హెచ్ఎం రామాంజనేయులుకు తెలిపారు

అల్లిపాలెం గిరిజనులకు
గృహాలు నిర్మిస్తామన్న స్పెయిన్ ప్రతినిధులు

రూ. మూడు కోట్లతో పక్కా గృహాల నిర్మాణం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని గంజివారిపల్లి పంచాయితీ పరిధిలో గల అల్లిపాలెం గిరిజన గూడెంలో 59 మంది చెంచు గిరిజనులకు పక్కా గృహాలు నిర్మించేందుకు స్పెయిన్ దేశ ప్రతినిధులు సుముఖత వ్యక్తం చేశారు. ఆర్డీటి ఆధ్వర్యంలో స్పెయిన్ దేశపు ప్రతినిధులు అల్లిపాలెం చెంచు గిరిజన గూడేన్ని సందర్శించారు. చెంచులకు పట్టాలిచ్చిన స్థలాలను పరిశీలించారు. వారితో సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా గంజివారిపల్లి పంచాయితీ సర్పంచ్ దుగ్గెంపూడి సుబ్బారెడ్డి స్పెయిన్ దేశపు ప్రతినిధులు అల్లిపాలెం చెంచుగూడెం చెంచుల స్థితి గతులను వివరించారు. పక్కా గృహాలు నిర్మించి ఆదుకోవాలని కోరారు. స్పందించి స్పెయిన్ దేశపు ప్రతినిధులు రూ. మూడు కోట్ల వ్యయంతో 59 పక్కా గృహాలు నిర్మించేందుకు అంగీకారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

చెంచు గిరిజనులతో మాట్లాడుతున్న స్పెయిన్ దేశ ప్రతినిధులు

వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని, బైరెడ్డి

వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే 'ఉగ్ర'

ప్రజాశక్తి-పామూరు

మండల పరిధిలోని మోపాడు గామంలో మొరుబోయిన గిడ్డయ్య యాదవ్ కుమార్తె వివాహ వేడుకలు ఆదివారం నిర్వహించారు. వేడుకల్లో కనిగిరి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి మాజీ ఎఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొని వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ పురం మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, పామూరు మాజీ ఎంపిపి ఆవుల నాగేశ్వరరావు, మాజీ జడ్‌పిటిసి మోరుబోయిన హుస్సేన్ రావు, వెలిగండ్ల మండల టిడిపి మాజీ అధ్యక్షులు దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, పామూరు ఉపసర్పంచి యాదాల సాయి కిరణ్ పాల్గొన్నారు.

ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న తహాశీల్దార్

ఓటు నమోదుపై అవగాహన

ప్రజాశక్తి-కొనకనమిట్ల

అర్హులైన ప్రతి విద్యార్థి ఓటు నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని తహాశీల్దార్ కెవిఆర్‌వి ప్రసాదరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కొనకనమిట్లలో ఓటర్ నమోదు కేంద్రాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఏపి పాఠశాల హాస్టల్ పరిధిలోని కేంద్రాలను పరిశీలించారు. కేంద్ర పరిధిలోని ఎస్సీ కాలనీల్లో ఇంటింటికి తిరిగి ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటుకు ఆధార్‌ను అనుసంధానం చేయించుకోవాలని సూచించారు. అంతేకాకుండా మరణించిన వారి పేర్లను, వివాహ ములు జరిగి మరొక ఊరు, అత్తవారింటికి వెళ్ళిన వారి పేర్లను ఓటరు జాబితా నుండి తొలగించేందుకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.రాజకుమారి, విఆర్‌ఓ రఘురామయ్య, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఉడుముల శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ కిశోర్

'విజయశ్రీ' ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్ :

దేవరకొండ సుబ్బయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు విజయశ్రీ హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఒంగోలు ఎస్‌టి కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, మారుతీ నగర్ కర్నూల్ రోడ్డులో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ వి కిశోర్ ఆధ్వర్యంలో జీర్ణకోశ మరియు లివర్ సంబధిత వ్యాధులు, బిపి, థైరాయిడ్, గుండెవ్యాధులు, జ్వరాలు వైద్యపరీక్షలు నిర్వహించి మొత్తం 180మందికి మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో 44వ డివిజన్ కార్పొరేటర్ గోపాల్‌రెడ్డి, 43 వడివిజన్ కార్పొరేట్ కండే స్వాతి, కండే రమణయాదవ్,కట్టా నాగేంద్రబాబు, విజయశ్రీ హాస్పటల్ ఫార్మశీ అధినేత పి నాగేశ్వరరావు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు మసూద్ జానీ

టెక్నిషియన్లకు ప్రత్యేక గుర్తింపు కల్పించాలి

- సంఘ రాష్ట్ర అధ్యక్షులు మసూద్ జానీ డిమాండ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రిఫ్రిజిరేటర్స్, ఎయిర్ కండీషన్ టెక్నిషియన్స్‌లకు కార్మిక శాఖలో ఒక విభాగాన్ని కేటాయించి గుర్తింపు ఇవ్వాలని సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మసూద్ జానీ తెలిపారు. ఒంగోలులోని కళ్యాణి సమావేశ మందిరంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రిఫ్రిజిరేటర్స్, ఎయిర్ కండీషన్స్ టెక్నిషియన్స్ ఐకమత్యం కోసం చేస్తున్న సమైక్యత యాత్ర ముగింపు సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని టెక్నీషియన్లు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేస్తూ సుమారు 4వేల కిలోమీటర్లు పర్యటించి వారి సమస్యలను అధ్యయనం చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎయిర్ కండీషన్ టెక్నీషియన్స్‌కు సంవత్సరానికి నాలుగు నెలలు మాత్రమే పని దొరుకుతుందని, మిగిలిన నెలలు జీవనం కష్టంగా మారుతుందని ఆయన తెలిపారు. కావున రాష్ట్ర ప్రభుత్వం రిఫ్రిజిరేటర్ టెక్నిషియన్లకు ప్రత్యేకమైన సంక్షేమ పథకాలు ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఏ. శ్రీనివాసులు శెట్టి, కోశాధికారి వీర శంకర యాదవ్, రాష్ట్ర నాయకులు నజీర్, రఘురాం రెడ్డి తో పాటుగా రిఫ్రిజిరేటర్స్, ఎయిర్ కండీషన్స్ ఒంగోలు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రచార వాహనం వద్ద మాట్లాడుతున్న వక్తలు

'ఘంటసాల'కు భారతరత్న ఇవ్వాలి

ప్రజాశక్తి-వేటపాలెం

గానగంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావుకు భారతరత్న ఇవ్వాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఘంటశాల శతజయంతి కార్యాక్రమాల్లో భాగంగా భారతరత్న ఇవ్వాలని దేశవ్యాప్త ప్రచారంలో భాగంగా ఆదివారం స్థానిక గడియార స్తంభం సెంటర్‌కు ప్రచార వాహనం చేరుకుంది. ఈ సందర్భంగా ఘంటసాలలాంటి మహానుభావుడికి భారతరత్న బిరుదు ఇచ్చి గౌరవించాలని, ఈ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోట వెంకటేశ్వరరెడ్డి, గాదె హరిహరరావు, జ్యోతి రమేష్, ఎన్ లక్ష్మణరావు, పొందుగల జానీబాబు, కెవి నారాయణరావు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని కలిగి ఉండాలి

ప్రజాశక్తి-అద్దంకి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఏర్పడి 40 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సింగరకొండ కెఆర్‌కె స్టడీ సెంటర్‌లో ఆదివారం ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సిహెచ్ ఫణీంద్రబాబు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని కలిగి, దాన్ని సాధించడంలో కృషి చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ స్టడీ సెంటర్‌ను ఒక వరంగా భావించి చక్కటి విద్య కొనసాగించాలని అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ పూర్వ అధ్యక్షురాలు ఎన్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ విద్యను మధ్య లోనే మాని వేసిన వారికి ఇది గొప్ప అవకాశం అని చెప్పారు. స్త్రీలకు ఇంటి నుంచే చదువుకోవడానికి ఉపయోగ పడుతుం దన్నారు. నందమూరి కళాపరిషత్ అధ్యక్షుడు మన్నం త్రిమూర్తులు ఈ స్టడీ సెంటర్‌ను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ వి మోహన్‌రావు అధ్యక్షత వహించారు. స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె ప్రభుదాస్, పకీరయ్య, వి ప్రసాదు, వేణుబాబు, కె గౌతమి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

వ్యవసాయంలో సాంకేతికతే విజ్ఞాన యాత్ర లక్ష్యం

ఏఎస్ శ్రీనివాసరావు

విజ్ఞాన యాత్రకు గుంటూరు వెళుతున్న పొగాకు రైతులు

ప్రజాశక్తి-టంగుటూరు

వ్యవసాయంలో ఆధునాతన సాంకేతికతను పెంపొందించడమే విజ్ఞాన యాత్ర ముఖ్య ఉద్దేశమని టంగుటూరు పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు సూచించారు. టంగుటూరు పొగాకు బోర్డు ఆధ్వర్యంలో బోర్డు పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 20 మంది రైతులతో పాటు క్షేత్రస్థాయి సిబ్బందిని విజ్ఞాన యాత్రలో భాగంగా ఆదివారం లాం ఫారం గుంటూరుకు తీసుకెళ్లారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం - వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విజ్ఞాన యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ యాత్రలో నూతన సాంకేతికతో పాటు వివిధ శాఖలు ప్రదర్శించిన విత్తనాల నూతన వంగడాలు, పరికరాల ప్రదర్శన ద్వారా పొగాకు రైతులకు అనేక నూతన విషయాలపై అవగాహన కలుగుతుందని ఏఎస్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు పరిధిలోని పలువురు పొగాకు రైతులు, బోర్డు క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

కొండపి: వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని శింగరాయకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ ఇ. నిర్మల కుమారి తెలిపారు. శింగరాయకొండ సబ్ డివిజన్ పరిధిలోని కొండపి, జరుగుమల్లి మండలాల రైతులను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గుంటూరు లామ్‌లో నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక బస్సులో ఆదివారం తీసుకెళ్లారు. ఈ సందర్భంగా నిర్మల కుమారి జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొండపి ఎఒ వి.రాము, శింగరాయకొండ, జరుగుమల్లి, పొన్నలూరు ఎఒలు శేషారెడ్డి, యుంగధర్, టి.పూర్ణచంద్రరావు, విఎఎలు బి.హర్షిక, డి.శ్రీనివాసరావు, జి.సాయిప్రసాద్, షేక్ నాగూర్ మీరావలి, రైతులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమం కోసమే మహాసభ

వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

గత ప్రభుత్వం బీసీలను ఓటు బ్యాంకుగానే చూసిందని, బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాస్‌గా మాత్రమే గుర్తించారని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలంటే బ్యాక్‌బోన్‌గా తయారు చేసిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కిందన్నారు. ఈ నెల 7న విజయవాడలో జరగనున్న జయహో బీసీ మహాసభ జయప్రదం చేయాలని కోరుతూ వాల్‌పోస్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగార్జునరెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ బీసీలకు అన్ని విధాలుగా వైసిపి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందన్నారు. నామినేటెడ్ పదవుల్లోనూ బీసీలే అధికంగా ఉన్నారన్నారు. నామినేటెడ్ పదవుల నియామకంలో రిజర్వేషన్‌లు తీసుకువచ్చిన ఘనత వైసిపిదేనన్నారు. రాష్ట్రంలో మంత్రులు 25 మంది కాగా అందులో 10 మంది బీసీలకు చెందిన వారు ఉన్నారన్నారు. బీసీలను రాజకీయంగా, సామాజిక పరంగా, ఆర్థికంగా ఆదుకున్న వారిలో సిఎం జగన్ మాత్రమే కనిపిస్తున్నారన్నారు. బీసీలంతా సిఎం జగన్‌కు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నలబోతుల కొండయ్య, ఆరె కటిక కార్పొరేషన్ డైరెక్టర్ సవ్వాని వెంకమ్మ వెంకటేశ్వర్లు, 23వ వార్డు కౌన్సిలర్ దూదేకుల ప్రసాద్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ మహ్మద్ రఫి, సర్పంచి మస్తాన్, తర్లుపాడు మండల వైసిపి కన్వీనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజలతో మాట్లాడుతున్న కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించడానికి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు తిరిగి అధికారంలోకి రావాలని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక 2వ వార్డులోని ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఏకలవ్య కాలనీల్లో టిడిడి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అనే కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ నిత్యావసర ధరలు ఈవిధంగా లేవన్నారు. సంక్షేమం అమలులో వివక్ష జరుగుతోందన్నారు. వస్తున్న పింఛన్లు కూడా నిలుపుదల చేస్తున్నారన్నారు. ఇక్కడి పలకల పరిశ్రమ మూత పడడానికి వైసిపి ప్రభుత్వ విధానాలే కారణమన్నారు.ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, టిడిపి ఒంగోలు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకటసత్యనారాయణ, ఎఎంసి మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, 2వ వార్డు కౌన్సిలర్ పిన్నిక ఆదిలక్ష్మి పాల్గొన్నారు. **పొదిలి:** పొదిలి పట్టణంలోని 14,15 వార్డుల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు ఇదేం ఖర్మ రాష్ట్రానికి సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, పొదిలి మండల, పట్టణ టిడిపి అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా ఖుద్దూస్, మాజీ జడ్‌పిటిసి కాటూరి నారాయణ బాబు, మాజీ సర్పంచులు కాటూరి నారాయణ ప్రతాప్, టిడిపి నాయకులు యర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, శామంతపూడి నాగేశ్వరరావు,మస్తాన్‌వలి పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు త్వరగా పూర్తిచేయండి : బూచేపల్లి

ప్రజాశక్తి-చీమకుర్తి

జగనన్న ఇళ్ళ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే బూచేపల్లిశివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కెవి పాలెంలో జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్దిదారుని గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులు ప్రభుత్వం అందజేస్తున్న సహకారంతో ఇళ్ల నిర్మా ణం త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు.అర్హులైనవారందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ పమిడివెంకటేశ్వర్లు, చీమకుర్తి పట్టణ అధ్యక్షుడు క్రిష్టిపాటిశేఖరరెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సొంత డబ్బుతో పింఛను అందజేత

ప్రజాశక్తి-బేస్తవారిపేట

మండల పరిధిలోని పాపాయిపల్లి గ్రామానికి చెందిన నల్లబోతుల లింగమ్మ భర్త, కుమారులను కోల్పోవడంతో పూట గడవడం కష్టంగా మారింది. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా ఆమె ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు దృష్టికి తీసుకెళ్లింది. దీంతో స్పందించిన ఎమ్మెల్యే లింగమ్మ పింఛను గురించి సచివాలయ సిబ్బందిని ఆరా తీశారు. ఆమెకు ఫించను రావడటానికి ఆరు నెలలు పడుతుంది సచివాలయ సిబ్బంది వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే రాంబాబు తన సొంత నిధుల నుంచి ప్రతి నెల రూ.2,500 వంతున లింగమ్మ కు అందించాలని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. అందులో భాగంగా గ్రామస్తుల సమక్షంలో పంచాయతీ వార్డు మెంబర్లు ఎర్రంశెట్టి అరుణ, సాల్వ లక్ష్మి, వైసిపి నాయకులు. కార్యకర్తల సమక్షంలో లింగమ్మకు ఆదివారం పింఛను అందజేశారు.

సాయం చేస్తున్న దృశ్యం

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అనారోగ్యంతో బాధపడుతున్న ముండ్లమూరుకి చెందిన నాగమణి అనే మహిళ వైద్య ఖర్చులకు ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సేకరించిన రూ.68,230 ఆర్థిక సాయాన్ని సంఘ సేవకులు శ్రీమంతుల సుబ్బాచారి చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యా, వైద్యానికి జిల్లాలో ఏ విశ్వబ్రాహ్మణుడు ఇబ్బంది పడకూడదనే నినాదంతో సంఘం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి. సంతారం శ్రీనివాసులు. ఆర్గనైజింగ్ సెక్రటరీ కుందుర్తి సీతా రామాంజనేయులు. పత్తిపాటి బాల బ్రహ్మాచారి, పి.సుధాకర్. పొన్నపల్లి బ్రహ్మానందం. వినుకొండ శ్యామల. ఏల్చూరి హేమంత్ కుమార్. బొగ్గవర వెంకటేశ్వర్లు. రావూరు లక్ష్మయ్య సదా విశ్వకర్మ. స్థానిక సంఘ నాయకులుపాల్గొన్నారు

ప్లేస్‌లు కేటాయించి వర్క్ అడ్జస్ట్‌మెంట్ చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు స్థానాలు కేటాయించి వర్క్ అడ్జస్ట్ మెంట్ చేపట్టాలని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా కార్యాలయంలో యుటిఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడూ ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల నియామకం పేరుతో పాఠశాల విద్యాశాఖ చేపట్టిన వర్క్ అడ్జస్టుమెంట్, ఇటీవల ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులకు తీవ్ర నిరాశ కలిగిస్తుందన్నారు. పాఠశాల విద్యాశాఖ అధికారులకు, ఉపాధ్యాయులకు సర్దుబాటు ప్రక్రియ జరిపి, బదిలీలు చేపడతామని చెప్పారన్నారు. బదిలీలలోనే ఇటీవల పదోన్నతులు పొందిన వారికి ప్లేస్ కేటాయింపు చేస్తామని ఆశలు కల్పించారన్నారన్నారు. సుమారు 10,000 మందికి పదోన్నతులు కల్పిస్తామని చెప్పిన అధికారులు వాటిని 3,500కే పరిమితం చేసి ఉపాధ్యాయులను మోసపుచ్చారన్నారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. రవి, కోశాధికారి కె. లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శులు యన్. చిన్నస్వామి, యన్. వెంకటేశ్వరరావు, బి. విశ్వనాధ్, బాపట్ల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.వినయ్, ఎ.శ్రీనివాసరావు, అడిట్ కమిటీ కన్వీనర్ జె. బాబూరావు పాల్గొన్నారు.

పూనాటికి మైనార్టీ నాయకుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి-చీమకుర్తి

టిడిపి సీనియర్ నాయకులు పూనాటివెంకటరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మోమిన్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి బాజీ, మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ రఫీ, షేక్ మునీర్, జాకీర్, హిదూ, వాసిఫ్, శివ పాల్గొన్నారు.

నీటి కోసం నిరీక్షిస్తున్న మహిళలు

ఎస్‌సి కాలనీలో తాగునీటి కష్టాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని గుర్రపుశాల ఎస్సీ కాలనీలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. కనీసం ఒక్క బిందె నీరు పట్టుకోవడానికి రాత్రింబవళ్ళు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సమస్యపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎటువంటి ఫలితం లేదని గ్రామస్తులు అంటున్నారు. అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని వారు వాపోయారు. ఉన్న డీప్ బోర్లలోని నీరు అడుగడుతున్నాయని, కనీసం ట్యాంకర్ల ద్వారా అయినా నీటిని సరఫరా చేయాలని వారు కోరుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి కంటితుడుపు చర్యలా కాకుండా శాశ్విత పరిష్కారంకల్పించాలని వారు కోరుతున్నారు.

శ్వేత పత్రం విడుదల చేయాలి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్ల పాలనలో బిసి వర్గాలకు చేసిన ప్రయోజనాలు, సంక్షేమ పథకాలు ,బడ్జెట్ కేటాయింపులు, వినియోగం వంటి అంశాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని ఓబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జి. వీర భద్రాచారి డిమాండ్ చేశారు. ఆదివారం సంఘం కార్యాలయంలో బీసీలను మభ్యపెట్టే క్రమంలో భాగంగానే " బీసీ జయహో" కార్యక్రమం తలపెట్టిందన్నారు. కార్పొరేషన్ల పేరుతో రూపాయి కేటాయింపులు లేకుండా, నిర్ణయాధికారం లేకుండా కాలం గడిపిన తీరు దుర్మార్గమన్నారు. మూడేళ్లుగా నవరత్నాల ద్వారా అందజేసిన పథకాలే తప్ప బీసీ కోసం ఎటువంటి పథకాలు అమలు చేయలేదని ఆయన అన్నారు. గతంలో బీసీ కార్పొరేషన్, ఎన్ఎఫ్‌బిసిల ద్వారా కొంత మందికి ఆర్థిక రుణాలు ఇచ్చే ఆయా సంస్థలను నిర్వీర్యం చేసిన ఘనత ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. చిత్త శుద్ధి ఉంటే ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేసి, తన నిజాయితీ నిరూపించుకోవాలని వీరభద్రాచారి డిమాండ్ చేశారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పొన్నలూరు

బ్రాహ్మణ అన్నదాన సత్రం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా సింగంపల్లి నాగేశ్వరావు, అధ్యక్షుడిగా పెడిపాటి సుబ్బారావు, ఉపాధ్యక్షుడిగా బద్దిపూడి ఆదినారాయణ, కార్యదర్శిగా ముదివర్తి గోపాల్, ఉప కార్యదర్శిగా మద్దాలి జగదీష్, కోశాధికారిగా మారెళ్ల కష్ణమూర్తి, ఉపకోశాధికారిగా గణపతిరాజు మాల్యాద్రి, మహిళా కార్యదర్శిగా సింగరాజు ఉషారాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

10న నూతన కమిటీకి ఎన్నికలు

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గో తరగతి ఉద్యోగ సంఘ భవనంలో కోమటిగుంట వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఒంగోలు పట్టణ,తాలుకా యూనిట్ సంఘం నూతనకమిటీ ఎన్నికపై సమావేశం నిర్వహించారు.ఈనెల 10న నూతన కమిటీకి ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో సబార్డినేటర్‌లుగా పనిచేస్తున్న ఆసక్తి కలిగినవారు పోటీ చేయుటకు అర్హులని తెలిపారు. అయితే సంఘ సభ్యత్వం రుసుం చెల్లించి ఉండాలని పేర్కొన్నారు.

ఓటు నమోదు పరిశీలన

ప్రజాశక్తి-మద్దిపాడు

18సంత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు నమోదు చేయాలని తహశీల్దారు జె.లక్ష్మీనారాయణ తెలిపారు. మండల పరిధిలోని రాచవారిపాలెం, గాజులపాలెం, గుండ్లాపల్లి గ్రామాలలో బిఎల్‌ఒలతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిని యువతీ, యువకులను గురించి వారికి ఓటు హక్కు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేశ్వర్లుపాల్గొన్నారు

కొండపిలో పెరిగిన ట్రాఫిక్ సమస్య

ప్రజాశక్తి-కొండపి

కొండపిలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య పెరుగుతోంది. దీంతో వాహనాల రాకపోకలు అవస్థలకు తప్పడం లేదు. ప్రజలు రాకపోకలు, వాహన రాకపోకలు పెరగడంతో ట్రాపిక్ సమస్య పెరిగింది. ప్రధానంగా కామేపల్లి రోడ్డులోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద మలుపులో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. బస్సులు, లారీలు, ట్రాక్టర్ల రాకపోకల సమయంలో ఈ మలుపులో తిరగడానికి వీలులేక గంటల కొద్ది నిలిచిపోతున్నాయి. అంతేకాక వాహనాలు ఎదురెదురు పడితే ట్రాపిక్ సమస్య జఠిలంమవుతోంది. దీంతో పాదాచారులు, ద్విచక్ర వాహనదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఇక్కడ రహదారి వెడల్పు తక్కువగా ఉండటం, రోడ్డు పక్కనే సొంత నివాస గృహాల వారు రోడ్డుపైకి చొచ్చుకు రావడం, చిరువ్యాపారాల దుకాణాల ఏర్పాటు చేయడంతో రోడ్డుకు కుచించుకుపోయి వాహనాల రాకపోకలకు ఇబ్బంది మారుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ సమస్యను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

కొండపిలోని టంగుటూరు రోడ్డు ట్రాపిక్ సమస్య దృశ్యం

ఘనంగా ఎమ్మెల్యే స్వామి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -శింగరాయకొండ

కొండపి శాసనసభ్యుడు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి జన్మదిన వేడుకలు ఆదివారం శింగరాయకొండ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలకు సంబంధించి పార్టీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య భారీ కేక్‌ను కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు మండల ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కష్ణ ,పట్టణ అధ్యక్షులు కోనపురెడ్డి వెంకట సుబ్బారావు, మందలపు గాంధీ చౌదరి, మించల బ్రహ్మయ్య, ఇమ్మడిశెట్టి రామారావు , కన్నా శ్యాంప్రసాద్, శింగరాయకొండ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఓలేటి రవిశంకర్ రెడ్డి , మేకల నరేష్ తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

టంగుటూరు : కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. గ్రామ టిడిపి అధ్యక్షుడు కామని నాగశ్రీను, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే స్వామి తన పుట్టినరోజును పురస్కరించుకొని ప్రతి ఏడాది లాగే తిరుమల వెంకన్న దర్శనానికి వెళ్లారు. టిడిపినాయకులు తూర్పునాయుడుపాలెం వచ్చి నిరాశతో వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మేడికొండ రవీంద్ర, ధర్నాసి బ్రహ్మానందం, సవలం సుధాకర్, మొఘల్ కాలేషా బేగ్, కామని వెంకట్రావు, మొలకలపల్లి శ్రీను, శానం వెంకట్రావు, కామని శ్రీను, మక్కెన వెంకట్రావు, అంబేద్కర్ నాయకులు దామతోటి వంశీ, కారుమంచి అనిల్, కసుకుర్తి భాస్కర్, పిడుగురాళ్ల సురేష్ బాబు పాల్గొన్నారు.

కొండపి: కొండపి ఎమ్మెల్యే స్వామి జన్మదిన వేడుకలు స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తేదేపా వాణిజ్య విభాగం రాష్ట్ర నిర్వహణకార్యదర్శి రావిపాటి మధుసూదనరావు, టిడిపి ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు జి.రామయ్య చౌదరి, టిడిపి మండల అధ్యక్షుడు బొడ్డపాటి యలమంద నాయుడు ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేశారు.



కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

రోగులకు పండ్లు పంపిణీ

ఎమ్మెల్యే స్వామి పుట్టిన రోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు, సిబ్బందికి పండ్లు పంపిణీ చేశారు. టిడిపి రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ రావిపాటి సీతమ్మ తన సొంత నిధులలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఐనంపూడి రమేష్, టిడిపి నాయకులు బత్తుల నారాయణస్వామి, చాగంరెడ్డి నర్సారెడ్డి, కె.వసంతరావు, ఎఎంసి మాజీ డైరెక్టర్ తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, చింతల వెంకటరావు, బొద్దులూరి మోహన్‌రావు, యనమద్ని వెంకటేశ్వర్లు , టిడిపి యూత్ మండల అధ్యక్షుడు కాలేషా, మహిళా మండల అధ్యక్షురాలు బొద్దులూరి లక్ష్మీ ప్రసన్న, ఎఎంసి మాజీ డైరెక్టర్ కె.లక్ష్మీనారాయణ, బూదవాటి సోమయ్య, గుండపనేని రామూర్తి నాయుడు, నన్నూరి సుబ్బరామయ్య, ముక్కు ప్రసాద్, దామా మురళీ, నేతి రవికుమార్ పాల్గొన్నారు.

జాల్లపాలెంలో 'ఇదేం కర్మ రాష్ట్రానికి'

ప్రజాశక్తి-వెలిగండ్ల

రాష్ట్రానికి పట్టిన కర్మను వదిలించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. టిడిపి పార్టీ పిలుపు మేరకు వెలిగండ్ల మండలంలోని జాల్లపాలెం గ్రామంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు ' ఇదేం కర్మ మన రాష్ట్రానికి ' కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి ప్రజలతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక సామాన్యుడు బతికే పరిస్థితి లేకుండా నిత్యావసర వస్తువుల ధరలు ఎక్కడ లేని విధంగా పెరిగాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు గోన వెంకటయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కారంపూడి వెంకటేశ్వర్లు, జాన్సన్, ఆవుల మాలకొండారెడ్డి, గోనా బర్నాబాస్, తగరం ఇమ్మానుయేలు, ఐ టీడీపీ కన్వీనర్ గోన దేవా, కట్టుకూరి రహీం, మల్లెల అంకయ్య, కుమ్మరి కుంట ఇజ్రాయిల్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : దోర్నాల మండలంలోని తిమ్మాపురం, రామచంద్రకోట, హసనాబాదు, కటకానిపల్లి, చిన్నదోర్నాల గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతం ఇవ్వలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందన్నారు. ఇలాంటి ప్రభుత్వం అవసరమా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏరువ మల్లిఖార్జునరెడ్డి, భట్టు సుధాకర్‌రెడ్డి, సుబ్బరత్నం, మాబు, వెంగళరెడ్డి, శేషాద్రి, మల్లయ్య, కాశయ్య, చంటి పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు తెలుసుకుంటున్న మండల టీడీపీ నాయకులు

ప్రతిష్టలో పాల్గొన్న బూచేపల్లి

తూర్పు గంగవరంలో అన్నదానం

ప్రజాశక్తి-దర్శి

తాళ్లూరు మండలం తూర్పు గంగవరంలో అయ్యప్పస్వామి విగ్రహం, ధ్వజస్తంభం ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం జరిగింది.

వృద్ధులకు అన్నదానం

స్థానిక కురిచేడు రోడ్‌లోని షిర్డిసాయిబాబా వృద్ధాశ్రయంలోని వృద్ధులకు గుంటూరు జిల్లా ఈపూరు మండలం కొచ్చెర్ల గ్రామానికి చెందిన గోలి వెంకట వంశీ-చంద్రిక దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం అన్నదానం చేశారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే మదిశెట్టి

ప్రజాశక్తి-దర్శి

స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ కుమారుడు రాజీవ్-రోహిత్‌ల వివాహ వేడుకలు శనివారం రాత్రి ఉదయపూర్ ప్యాలెస్‌లో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దిశెట్టివేణుగోపాల్, వారి కుటుంబ సభ్యులు, బంధువులు, వైసిపి నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఉపాధ్యాయులకు స్థానాలు కేటాయించాలి

ప్రజాశక్తి-తర్లుపాడు

ఉపాధ్యాయుల ప్రమోషన్లకు విల్లింగ్ తీసుకొని ఇప్పుడు సర్దుబాటు చేస్తామనడం దురదష్టకరమని స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు డి.వెంకటేశ్వరరెడ్డి,అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ఎండి.రఫీ, వి.మాల్యాద్రి ఆందోళన వ్యక్తం చేశారు. పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు వెంటనే స్థానాలు కేటాయించి వారిని రిలీవ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్ విధానంలో పదోన్నతులు, బదిలీలు జరపటం వల్ల బోధనకు ఏమాత్రం ఆటంకం కాదన్నారు. సబ్జెక్టు టీచర్ల కొరత, బోధనేతర పనుల వల్ల వివిధ యాప్‌ల వల్ల సిలబస్‌ను సకాలంలో పూర్తి చేయలేక ఉపాధ్యాయులు ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ప్రభుత్వం సర్దుబాట్లను మానుకొని వెంటనే ప్రమోషలకు ప్లేసెస్ కేటాయించి బదిలీలకు షెడ్యూల్ ప్రకటించి సంక్రాతి సెలవుల లోపు పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు.

చిల్లచెట్ల మధ్య ఉన్న సంపద తయారీ కేంద్రం

నిరుపయోగంగా 'సంపద' కేంద్రాలు

ప్రజాశక్తి-మద్దిపాడు

లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నిరుపయోగంగా మారుతున్నారు. కేంద్ర ప్రభుత్వం తడి, పొడిచెత్త ద్వారా పంచాయతీలకు ఆదాయం వస్తుందని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే వాటి నుంచి ఎలాంటి ఆదాయం రావడం లేదు. ఇళ్ల నుంచి చెత్తను పోగు చేసి కేంద్రాలకు చేర వేస్తున్న గ్రీన్ అంబాసిడరలకు వేత^నాలు అందడం లేదు. దీంతో వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టితో పంచాయతీలకు ఆదాయం సమకూర్చేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఉత్సాహంగా కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు శ్రీ ప్రతిభా విద్యా సంస్థలలో సికోకాయ్ ఎపి కరాటి చీఫ్ సెక్టార్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరాటే విద్యార్థులు తమ ప్రతిభను కనపరిచి ఉత్తీర్ణత సాధించారు. అనంతరం నిర్వహించిన బెల్టు ప్రదాన ఉత్సవ సభకు ప్రకాశం జిల్లా కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నల్లూరి మోహన్‌రావు అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా కరాటే అసోసియేషన్ జిల్లా చైర్మన్, ప్రతిభా విద్యాసంస్థల ఫౌండర్ నల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ప్రతిభ చూపించిన విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే పోటీల్లో రాణించాలనాã్రఉ. వారికి అవసరమైన ఆర్థిక సాయం అందిస్తానని తెలిపారు. కరాటే అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాటా ్లడుతూ రాష్ట్రంలో, జిల్లాలో కరాటేను అభివద్ధి చేస్తున్న నల్లూరి మోహన్ రావును అభినందించి వారికి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతిభ విద్యాసంస్థల అధినేతను అభినందించారు. జిల్లా కరాటే చీఫ్ ఎగ్జామినేషన్ నల్లూరి మోహన్ రావు మాట్లాడుతూ కరాటే క్రీడను యూనివర్సిటీ గేమ్స్, స్కూల్ గేమ్స్‌లో చేర్చినట్లు తెలిపారు. ఎపి పోలీస్ టీమ్‌లో కూడా కరాటే చేర్చినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని పైకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ మీసాల మురళీధర్, కరాటే కోచ్ జి. అనీల్ కుమార్, కొత్తపట్నం కరాటే కోచ్ వెంకటేశ్వర్లు , కోచ్ నాంచార రెడ్డి, జాతీయ క్రీడాకారిణి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జాతీయ వినియోగదారుల చట్టం-2019పై ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా అధ్యక్షుడు ఉడుత రవికుమార్ పేర్కొన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ప్రకాశం జిల్లా వినియోగదారుల సమాఖ్య కార్యవర్గ సమావేశం స్థానిక అపోలో ఆసుపత్రి సమావేశ మందిరంలో ఆదివారం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగుల సురేష్ మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల స్థాయిలో క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనే విధంగా సంఘ సభ్యులు కృషి చేయాలని కోరారు. ఎస్‌డి జలీల్ మాట్లాడుతూ మండల, జిల్లా సంఘాలు ఆర్థికంగా పటిష్టం కావాలని కోరారు. సమావేశంలో ఓసిహెచ్ నరసింహులు ,వై.అంజిరెడ్డి, ఎస్‌కె అంజయ్య, టి.వెం కటేశ్వర్లు, ఎంవి మురళీకృష్ణ, వి.వీరారెడ్డి, సిహెచ్‌విఎస్‌ఆర్ .పదాస్, ఆర్.రాధాకృష్ణ, ఎన్.స్వప్న తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న ఎంపీ మాగుంట

క్రీడలతో మానసిక ఉల్లాసం

ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

క్రీడలు మానసికోల్లాసానికి, శారీరక ధఢత్వానికి దోహదం చేస్తాయని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలిపారు. స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో 33వ వార్షిక క్రీడలను మాగుంట ఆదివారం ప్రారంభించారు. తొలుత క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులను మార్చ్ ఫాస్ట్‌ను తిలకించి వారి నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్ధులకు బహుమతులను అందించారు. విద్యార్థులు ప్రదర్శించిన యోగా విన్యాసాలను ఆయన ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ టి.జయశ్రీ మాట్లాడుతూ మన ఆరోగ్యానికి వ్యాయామం,క్రీడలు ఎంతో అవసరమన్నారు. ఫిట్ ఇండియా వారోత్సవాల్లో భాగంగా ఈ క్రీడా పోటీలను నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నవోదయ విద్యాలయ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భవనాన్ని నిర్మించడం అభినందనీయం

ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి-పామూరు

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

తక్కువ సమయంలో యుటిఎఫ్ భవనాన్ని పూర్తి చేయడం అభినందనీయమని ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం తెలిపారు. పామూరుకు వచ్చిన సందర్భంగా యుటిఎఫ్ నూతనభవనాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. తక్కువ సమయంలో నిధులు వసూలు చేసి భవనం నిర్మించేందుకు కృషి చేసిన సిఎస్‌పురం, వరికుంటపాడు, పామూరు మండలాల యుటిఎఫ్ నాయకులను ఆయన అభి నందించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసరాజు, తిరుపతిరెడ్డి, ఉదయ్, రజియా బేగం, సుబ్బారావు, గల్లా చెన్నయ్య, సుబ్బరాజు,కృష్ణారావు, బేబి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సైకో పాలన పోవాలి

మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి - గిద్దలూరు

స్థానికులతో మాట్లాడుతున్న అశోక్ రెడ్డి

రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని మాజీ ఎమ్మెల్యే, టిడిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి తెలిపారు. కంభం మండల పరిధిలోని లక్ష్మీకోట గ్రామంలో ఇదేమి కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి ఇంటింటికీ వైసిపి ప్రజా వ్యతిరేక విధానాల పై కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాలుగా జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నిలువునా ముంచేశారన్నారు. జగన్ రెడ్డి అవినీతి దాహానికి రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాకపోగా, ఉన్న పరిశ్రమలు కూడా జే ట్యాక్స్ భయంతో ఇతర రాష్ట్రాలకు తరలి పోతున్నాయని తెలిపారు. దీంతో ఇక్కడి యువతకు ఉద్యోగాలు లేక పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి ఘని చిన్న వెంకటేశ్వర్లు, తాటికొండ వెంకటేశ్వర్లు, టిడిపి మండల అధ్యక్షుడు తోట శ్రీను మండల ప్రధాన కార్యదర్శి, మరియు క్లస్టర్ ఇన్‌ఛార్జి ఆరేపల్లి మలికార్జున, టిడిపి పార్లమెంట్ కార్యదర్శి కేతం శ్రీనివాసులు, రాష్ట్ర ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి గోన చెన్నకేశవులు, యూనిట్ ఇన్‌ఛార్జి వీరిశెట్టి లక్ష్మణ్, టిడిపి పార్లమెంట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి అనీస్ అహమ్మద్, పార్లమెంట్ మైనార్టీ కార్యదర్శులు అత్తర్ దాదా, గౌస్, నియోజకవర్గ బీసీ అధ్యక్షుడు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, బీసీ మండల సెల్ అధ్యక్షుడు బ రమణ, మండల రైతు అధ్యక్షుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెంపు

- 11 రకాల ఉద్యాన పంటలు
- హైబ్రిడ్ కూరగాయల విస్తరణ పథకం
- జిల్లా ఉద్యాన శాఖ అధికారి పి.జెన్నెమ్మ

ముఖాముఖి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెంచేందుకు తగు ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు జిల్లా ఉద్యాన శాఖ అధికారి పి.జెన్నెమ్మ తెలిపారు. జీడి మామిడి, పసుపు, మిర్చి, అరటి, కూరగాయలు, ఆకుకూరల సాగు మరింతగా పెంచడంతో పాటు రాష్ట ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వారికి అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులు మరింత లబ్ధి పొందేలా పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు ఆమె తెలిపారు. జిల్లాలో ఉద్యాన శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాల గురించి జెన్నెమ్మ ప్రజాశక్తి ముఖాముఖిలో వివరించారు. అవన్నీ ఆమె మాటల్లోనే...

11 రకాల ఉద్యాన పంటలు

జిల్లాలో 28,245 హెక్టార్లలో 11 రకాల ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. 3,36,167 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరుగుతోంది. ఉద్యాన పంటల సాగులో సూక్ష్మ, బిందు, తుంపర సేద్యం పట్ల రైతులు ఆసక్తి కనపరిచేలా కృషి చేస్తున్నాం. సమగ్ర ఉద్యాన పంటల అభివద్ధి మిషన్, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కార్యక్రమాలను పక్కాగా అమలయ్యేలా దృష్టి పెట్టాం.

సమగ్ర ఉద్యాన పంటల అభివద్ధి మిషన్

2022-23 సంవత్సరానికి సమగ్ర ఉద్యాన పంటల అభివద్ధి మిషన్ ద్వారా రూ.8.31 కోట్ల కార్య ప్రణాళికకు రాష్ట ఉద్యాన శాఖ కమిషనర్ ఆమోదించారు. ఈ మేరకు నూతనంగా జిల్లాలో పండ్ల తోటలు సాగు చేసే రైతులకు 40 శాతం రాయితీతో ఒక హెక్టారుకు మామిడి మొక్కలు రైతులు సాగు చేసే విస్తీర్ణాన్ని బట్టి రూ.7,980, రూ.9,840, రూ. 24,000 చొప్పున రాయితీ ఇస్తున్నారు. దానిమ్మ సాగుకు రూ.16,004, జామకు రూ.17,599, టిష్యూ కల్చర్, అరటి తోటలసాగుకు రూ.30,739, బొప్పాయికి రూ.18,497 చొప్పున జిల్లాలో 137 హెక్టార్లలలో సాగుకు రూ. 24.34 లక్షలతో కార్యచరణ ప్రణాళికను ఆమోదించి అమలు చేస్తున్నాం. 75 మరియు 90 శాతం రాయితీపై దానిమ్మ, జామ తోటల నిర్వహణకు 125.23 హెక్టార్లలకు రూ.9.10 లక్షలతో కార్యచరణ ప్రణాళిక ఆమోదించారు.

హైబ్రిడ్ కూరగాయల విస్తరణ పథకం

హైబ్రిడ్ కూరగాయల విస్తరణ పథకం ద్వారా హెక్టారుకు రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయంతో 50 హెక్టార్లలో కూరగాయల సాగుకు రూ.10 లక్షల వరకు రైతులకు ఇస్తారు. పూల తోటల సాగు పథకం ద్వారా హెక్టారుకు రూ 16 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తునాã్రఉ. 30 హెక్టార్లలో రూ.4.80 లక్షల వరకు రైతులకు సాయం అంతుంది. పండ్ల తోటలలో నీరు నిల్వ చేసేందుకు 5 ఫారం పాండ్స్ (నీటి కుంటలు) నిర్మాణం కోసం రూ.75 వేల చొప్పున రూ.3.75 లక్షలకు కార్య ప్రణాళిక ఆమోదించారు. జిల్లాలో 5 హెక్టార్లలో రక్షిత వ్యవసాయ పథకం ద్వారా 50 శాతం రాయితీపై అధిక విలువ కలిగిన కూరగాయలు మరియు పూల తోటలను సంవత్సరం పొడవున సాగు చేసేందుకు రూ.92 లక్షల మేర రైతులకు మంజూరు చేసేందుకు కార్య ప్రణాళిక ఆమోదించారు. సమగ్ర నీటి వినియోగంతో పండ్లు మరియు కూరగాయల తోటలు సాగు చేసే రైతులకు మల్చింగ్ పథకం ద్వారా 50 శాతం రాయితీపై 40 హెక్టార్లకు రైతులకు రూ. 6.40 లక్షలు ఇస్తారు.

రూ 6 కోట్ల అంచనాలతో పంటల నిల్వల యూనిట్లు

కోత అనంతరం పంట నిల్వ చేసుకునేందుకు 20 ప్యాక్ హౌస్‌లు, మూడు శీతల గిడ్డంగులు, రెండు కోల్డ్ రూములు, ఒక ప్రాసెస్సింగ్ యూనిట్ మరియు 10 ప్రత్యామ్నాయ సాంకేతిక పద్ధతులకు రూ.603 లక్షల వరకు ఉద్యాన పంటల రైతులకు ఇచ్చేందుకు కార్యాచరణ ప్రణాళికను ఆమోదించారు. మార్కెటింగ్ మౌళిక సదుపాయాల ఏర్పాటు క్రింద మూడు కలెక్షన్ సెంటర్లకు రూ.18 లక్షలకు కార్య ప్రణాళిక ఆమోదించారు. మిరపలో సమగ్ర సస్యరక్షణ మరియు ఎరువుల యాజమాన్యం పద్ధతులను 500 హెక్టార్లలో అమలు చేసేందుకు రూ.6 లక్షలతో కార్యాచరణ ప్రణాళిక ఆమోదించి అమలు చేయనున్నారు.

50 శాతం రాయితీపై యాంత్రీకరణ పథకం

ఉద్యాన యాంత్రీకరణ పథకం ద్వారా 50 శాతం రాయితీపై 20 మిని ట్రాక్టర్లు, ఎనిమిది పవర్ టిల్లర్లు, ఐదు ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్లు మరియు 120 తైవాన్ స్ప్రేయర్లు అందజేసేందుకు రూ. 28.60 లక్షల మేర రైతులకు రాయితీ ఇవ్వనున్నారు. రైతులకు శిక్షణా కార్యక్రమాలు మరియు విజ్ఞాన యాత్రలు కోసం రూ.17.22 లక్షలు ఖర్చు చేయనున్నారు. జిల్లాలో 4,500 హెక్టార్లలో బిందు, తుంపర సేద్యం ద్వారా పంటలు సాగు లక్ష్యంగా పెట్టుకున్నారు.ఇందుకోసం రైతుభరోసా కేంద్రాల ద్వారా దరఖాస్తులు తీసుకుంటున్నారు. సుమారు 2,500 హెక్టార్లకు యూనిట్లు కావాలంటూ రైతులు దరఖాస్తు చేసుకున్నారు.